



# విజయభాను





విశాఖపట్నం, గురువారం 05-09-2019 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 310 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రష్యా-భారత్‌లది సహజ బంధం

- నాణ్యమైన ఆయుధాలు ఉత్పత్తిచేయాలి
- గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం రష్యా సాయం మరువలేనిది
- 20వ ఇండియా-రష్యా వార్షిక సదస్సులో ప్రధాని మోదీ



మాస్కో : భారత్, రష్యాల మధ్య బంధం కేవలం కొన్ని రంగాలకు మాత్రమే పరిమితమైంది కాదని, చాలా అంశాల్లో ఇరుదేశాల మధ్య స్నేహం కొనసాగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటన తరువాయి 2లో..

### మోదీకి గేట్స్ ఫౌండేషన్ అవార్డు

ప్రధాని మోదీ ప్రతిష్టాత్మక గ్లోబల్ గోల్‌కీపర్ అవార్డుకు ఎంపికయ్యారు. పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపరిచే లక్ష్యంతో మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి గుర్తింపుగా మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఆయన సతీమణి మెలిండాల పేరుతో ఏర్పాటైన ట్రస్ట్ బెల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఈ అవార్డును అందజేయనుంది. ఈ నెల 24న బ్లూమ్‌బర్గ్ గ్లోబల్ బిజినెస్ ఫోరమ్ వేదికగా జరగనున్న ఓ కార్యక్రమంలో మోదీ ఈ అవార్డు అందుకోనున్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొనేందుకు ప్రధాని త్వరలో అమెరికా వెళ్లనున్న సంగతి తెలిసిందే. ప్రపంచ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టిన రాజకీయ నేతలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తున్నట్లు ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. జాతిపిత మహాత్మాగాంధీ 150వ జన్మదినోత్సవం నాటికి దేశానికి బహిరంగ మలవిసర్జన రహితం చేయాలన్న లక్ష్యంతో మొదలైన తరువాయి 2లో..

## ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వోద్యోగులే

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనానికి ఓకే
- ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కల సాకారం
- పదవీ విరమణ వయస్సు 60కి పెంపు
- రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 330 కోట్ల ఆర్థిక భారం
- కొత్త ఇసుక పాలసీ, వైఎస్సార్ పెళ్లి కానుకకు ఆమోదం
- ఆశా వర్కర్ల వేతనాల పెంపు
- కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు





అమరావతి : ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో ఆర్టీసీ కార్మికుల దశాబ్దల కల సాకారం కానుంది. బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశం అనంతరం రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా రవాణా శాఖ ఏర్పాటు తరువాయి 2లో..

### కొత్త ఇసుక పాలసీకి కేబినెట్ ఆమోదం..

అలాగే కొత్త ఇసుక పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. రీచ్‌ల దగ్గర టన్ను ఇసుక ధరను రూ. 375గా నిర్ణయించినట్టు తెలిపారు. ఇసుక రవాణా చార్జీ కిలోమీటర్‌కు రూ. 4.90గా ఉండనున్నట్టు చెప్పారు. మాఫియాకు తావులేకుండా ప్రజలకు నేరుగా ఇసుక సరఫరా జరగనుందన్నారు.

అక్టోబర్ చివరి నాటికి మరిన్ని స్టాక్ పాయింట్లు పెంచుతామన్నారు. ఇకపై అవినీతికి ఆస్కారం లేకుండా ఇసుక సరఫరా జరగనుందని.. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించారు. జీపీఎస్ అమర్చిన వాహనాల ద్వారానే ఇసుక తరలింపు చేపడతామని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక రవాణాపై నిషేధం విధిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.

### శ్రీరామనవమి నుంచి వైఎస్సార్ పెళ్లి కానుక..

వైఎస్సార్ పెళ్లి కానుకకు రాష్ట్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి పేర్ని నాని తెలిపారు. వచ్చే శ్రీరామనవమి నుంచి వైఎస్సార్ పెళ్లి కానుక అమల్లోకి వస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు అందజేయనున్నట్టు తెలిపారు.

దివ్యాంగులకు రూ. 1.5 లక్షలు అందించనున్నట్టు పేర్కొన్నారు. బీసీలకు వైఎస్సార్ పెళ్లి కానుక కింద రూ. 50 వేలు ఇవ్వనున్నట్టు చెప్పారు.

### హోదా ఉద్యమకారులపై కేసుల ఎత్తివేతకు గ్రీన్ సిగ్నల్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం పోరాడిన వారిపై కేసుల ఎత్తివేతకు కేబినేట్ ఆమోదం తెలిపింది. హోదా ఉద్యమకారులపై కేసులను ఎత్తివేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. అలాగే ఆంధ్రాబ్యాంకు పేరును యథావిధిగా కొనసాగించాలని కేంద్రానికి లేఖ రాయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

వరల్డ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ పీవీ సింధుకు కేబినెట్ అభినందలు తెలిపిందన్నారు. టీడీపీ బోర్డు సభ్యుల సంఖ్యను 25కు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.

త్వరలోనే టీటీడీ బోర్డు కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు.



# ఓటరు వివరాలు సరిచూసుకోండి

## అనంతగిరి మండల తహశీల్దార్ వెంకట వరప్రసాద్




అనంతగిరి : ఎన్నికల కమీషన్ అధికారి అదేశాల మేరకు అరుకు వేలీ నియోజకవర్గం పరిధి లో గల అనంతగిరి మండలములో బి.ఎల్.ఓ.ల యాప్ ద్వారా 1.9.2019 నుండి ఓటరుల వివరాలు పరిశీలన కార్యక్రమము ప్రారంభం అయింది. తే 30.9.2019ది లోగా ఓటరులు తమ యొక్క ఓటు వివరాలు సరిచూసు కోవాలని తెలియ చేయుచున్నాము. కొత్త ఓటరుగా నమోదు చేయుటకు ఈ యాప్ ద్వారా అవకాశం గలదు.కనుక ఈ అవకాశాన్ని అనంతగిరి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనంతగిరి మండల తహసీల్దార్ వెంకట వరప్రసాద్ విజయభాను ప్రతినిధితో తెలిపారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు



పరవాడ : పరవాడ మండలము రావాడ పంచాయతీ శృంగారుపాడు గ్రామంలో వినాయకున్ని బుధవారం మాజీ సర్పంచ్ వియ్యపు లక్ష్మి, జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపు చిన్నా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము మధ్యహ్నాంబారీఅన్నసంతర్పణ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ అన్నసంతర్పణకు భక్తులు వద్దనుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సారిపల్లి జోగినాయుడు, కావలి రామస్వామి నాయుడు, వియ్యపు బుజ్జి,శ్రీ సిద్ది వినాయక యూత్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నారాలోకేష్‌కు ఘనస్వాగతం



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి వర్యులు నారా లోకేష్‌కి బుధవారం విశాఖపట్నం విమానాశ్రయంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు నుంచి ఘన స్వాగతం లభించింది. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసిన లోకేష్‌ను ఏయిర్ పోర్టులో ముందుగా ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, తదితరులు కలిసి సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు.

# యానాంలో 200 మంది గంజాయికి బానిసలు : ఎస్పీ



యానాం : నియోజకవర్గంలో సుమారు 200 మంది గంజాయి మత్తు పదార్థానికి బానిస అయినట్లు యానాం ఎస్పీ డాక్టర్ రచనా సింగ్ పేర్కొన్నారు.

మంగళవారం సాయంత్రం ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా యానాంలో గంజాయిని విశాఖపట్నం తదితర అడవి ప్రాంతాల నుండి ఆంధ్రాకు చెందిన కొంతమంది వ్యక్తులు విక్రయిస్తున్నారని వారిని పట్టుకొనుటకు క్రైమ్ టీమ్ రెండు భాగాలుగా విభజించి విస్తృతంగా విక్రయదారులు కొరకు గాలింపు చర్యలు సీపడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ఒక ఆటో డ్రైవర్, ఒక మహిళను, యానాం కు చెందిన ముగ్గురు యువకులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు.

ఈ గంజాయి వలన యువకులు దానికి బానిస అయ్యి పాడై పోతు న్నారని తల్లిదండ్రులు వాటి వలన కలిగే అన ర్థాలు చెప్పి మత్తు పదార్థాల నుండి దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ భక్తవ త్సలం, ఎస్ఐ షేరు నూకరాజు క్రైమ్ టీమ్ పాల్గొన్నారు.

## యానాం ఉత్తమ ఉపాధ్యాయులుగా

# త్రిమూర్తులు, రామకృష్ణ

యానాం : ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యానాం ఉత్తమ ఉపాధ్యాయులుగా గిరి యం పేట ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దంగేటి త్రిమూర్తులు, కనకాల పేట ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా రామకృష్ణ ఎన్నికైనట్లు ప్రాంతీయ విద్యాశాఖ అధికారి కాల్ ఏ సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు 2019 సంవత్సరం గాను యానాం ఉత్తమ ఉపాధ్యాయునిగా వీరిరువురు ఎంపికైనట్లు పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి కార్యాలయం నుండి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు .దంగేటి త్రిమూర్తులు ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా చేసిన సేవలకు గాను విద్యా శాఖ మంత్రి అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు .చింతా రామకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయుడు గా బాస్కెట్ బాల్ క్రీడకు యానాం కు ఎన్నో విజయాలు అందించి బాస్కెట్ బాల్ సేవలకు గాను ముఖ్యమంత్రి టెక్నికల్ టీచర్ స్పెషల్ అవార్డుకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఇరువురు ఈ అవార్డులకు ఎంపికైన సందర్భంగా యానాం ఉపాధ్యాయ సంఘం అభినందించినట్లు తెలిపారు.

## నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా ర్యాలీ



భీమునిపట్నం : నేత్రధాన పక్షోత్సవాలలో భాగంగా బుదవారం అనిల్ నీరుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో తగరపువలస లో ర్యాలీ చేయడం జరిగింది. ఈ ర్యాలీ ని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బిఎస్ క్రిష్ణమ్మ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.వి ఎస్.రత్న కుమారిలు ప్రారంభించారు. ఈ ర్యాలీ లో మెడికల్, నర్సింగ్ విద్యార్థులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ గిరిజన కుల ధృవీకరణ పత్రాలు పై

# పోరాటం తప్పదు

### అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడా సింహాద్రి



అనంతగిరి : భారత రాజ్యాంగం కల్పించిన ఎస్టీ రిజర్వేషన్ ను తుంగలో తొక్కి ద్రోహం చేసి ఎస్ టి నకిలీ ధ్రువీకరణ పత్రాలు పొంది ఉద్యోగం చేస్తున్నవారి నకిలీ సర్టిఫికెట్లు రద్దు చేసి నకిలీ సర్టిఫికెట్ల తో ఉద్యోగం చేస్తున్నవారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని నకిలీ సర్టిఫికెట్ తో ఉద్యోగం చేస్తున్న వారిని గుర్తించి తమ ద ృష్టికి తీసుకొచ్చినట్ల యితే అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం పూర్తిగా మద్దతిస్తుందని బోగస్ నకిలీ గిరిజన సర్టిఫికేట్లు ఎవరైతే జారీ చేశారు వారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు పాడేరు సబ్ కలెక్టర్ ద ృష్టికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు అరకు, డుంబరి గుడ, అనంతగిరి మండలాలలో విపరీతంగా పెరుగు తున్న నకిలీ కులద ృఈకరణ పత్రాలు సత్వరమే ఆపాలని, అధికారుల ద్వారా అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని బినామీల వ్యవస్థను నివారించాలని గిరిజన యూనివర్సిటీని అరకు వ్యాలీ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత గిరిజన ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి ఉపాధ్యక్షులు నందు, జోనల్ కార్యదర్శి గురు ద్వారా అరకు వేలి మండల గౌరవ అధ్యక్షులు మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# పోషణ్ అభియాన్

భీమునిపట్నం : భారత ప్రభుత్వం ఆదేశాలు మేరకు జాతీయ సేవా పథకం ఆద్వర్యం లో పోషణ్ అభియాన్ కార్యక్రమం బుధ వారం ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గ్లోరీ దయాకుమారి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతీ యువకులు తీసుకోవాల్సిన ఆహార నియమాలు దానికి తగిన శారీరఖ వ్యాయామాలు వాటి ప్రాధా న్యతను వివరించారు.ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. నాగలక్ష్మమ్మ ఆద్వర్యంలో జరిగింది, ఇందులో లెక్చరర్ ఎస్ సామ్యుల్ రాజు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రష్యా-భారత్‌లది సహజ బంధం



నిమిత్తం రష్యాకు చేరుకున్న ఆయన తూర్పు ప్రాంత నగరం వ్లాదివోస్తోక్‌కు వెళ్లారు. మీడియాకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు. తాజా పర్యటనతో రష్యాతో బంధానికి కొత్త ఉత్సాహం లభిస్తుందని అన్నారు. రష్యా నుంచి భారత్‌కు వచ్చే సైబీరియన్ పక్షులతో ఇరుదేశాల బంధాన్ని పోల్చారు. ఇరుదేశాలకు సైబీరియన్ పక్షులు పర్యాటక వారధులని పేర్కొన్నారు. వేల కిలోమీటర్లు ప్రయాణించి అవి భారత్‌కు చేరుకుంటాయని తెలిపారు. భారతీయులు చాలామంది తూర్పు ప్రాంతాలకు వెళ్లడం ఇష్టపడతారని, ఇది చాలా సహజ బంధమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీ, మాస్కోలు కలిసి తక్కువ ఖర్చుతో భారత్‌లో నాణ్యమైన ఆయుధాలను ఉత్పత్తి చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం బదిలీ అయితే భారతదేశంలో సైనిక పరికరాల ఉత్పత్తి చౌకగా మారుతుంది. మేము ఈ ఆయుధాలను మూడో దేశాలకు చాలా తక్కువ ధరలకు సరఫరా చేయగలుగుతాం. ఈ అవకాశాన్ని భారత్, రష్యా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందిఅని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. భారత్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అంతరిక్షంలోకి మనుషుల్ని పంపే గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం వ్యోమగాముల శిక్షణకు రష్యా చేస్తున్న సాయాన్ని గుర్తుచేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భారతదేశంలో బాగా అభివృద్ధి చెందుతోంది. అంతరిక్ష రంగంలో విజయవంతంగా రాణిస్తున్నాం. గగన్‌యాన్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నాం. మా వ్యోమగాములకు శిక్షణనివ్వడానికి రష్యా సాయం చేస్తోంది. ఈ సహకారం కేవలం సైనిక, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మరింత విస్తరిస్తుంది అని మోదీ చెప్పారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు పులులటే చాలా ఇష్టమని, అతనితో జరిగే ప్రతి సమావేశంలో వాటి సంరక్షణ ప్రస్తావన ఉంటుందని తెలిపారు. పుతిన్‌తో సమావేశమయ్యే ప్రతిసారి మా స్నేహం మరింత బలపడుతుంది అని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, మోదీ రష్యా అధ్యక్షుడితో కలిసి 20వ ఇండియా-రష్యా వార్షిక సదస్సు, అలాగే తూర్పుదేశాల ఆర్థిక సదస్సులో పాల్గొననున్నారు.

## మోదీకి గేట్స్ ఫౌండేషన్ అవార్డు

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే తొమ్మిది కోట్ల మరుగుదొడ్లను నిర్మించిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం దేశంలో 98 శాతం గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితయ్యాయి. నాలుగేళ్ల క్రితం ఈ సంఖ్య కేవలం 38.

గాంధీ పార్కు ఆవిష్కరణ?

గాంధీజీ 150వ జయంతి సందర్భంగా ఏర్పాటైన గాంధీ పీస్ గార్డెన్‌ను మోదీ ప్రారంభించనున్నారు. న్యూయార్క్‌లోని భారతీయ కాన్సులేట్ జనరల్, లాంగ్ ఐలాండ్ కేంద్రంగా పనిచేస్తున్న శాంతి ఫండ్, న్యూయార్క్ స్టేట్ యూనివర్శిటీలు కలిసికట్టుగా నాటే 150 మొక్కలు ఈ పార్కులో ఉంటాయి. పార్కులో తమకిష్టమైన వారి జ్ఞాపకార్థం మొక్కలు పెంచుకోవచ్చు. 2014 ఎన్నికల తరువాత మోదీ తొలిసారి ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించగా.. రెండోసారి గెలిచాక మరోసారి ఈ చాన్సు వచ్చింది.

సృజనాత్మకత పెంచుకోండి: ఉపాధ్యాయులకు ప్రధాని సూచన

సృజనాత్మకత, ఆవిష్కరణలపై ఆసక్తిని పెంచుకుని సాంకేతికతను బోధనలో ఉపయోగించుకోవాలని మోదీ ఉపాధ్యాయులను కోరారు. ఢిల్లీలో తనను కలిసిన జాతీయ అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులనుదేశించి ప్రధాని మాట్లాడారు. ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వారికి ఆయన వివరించారు.

## ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వోద్యోగులే

చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నట్టు వెల్లడించారు. ఆర్టీసీ విలీన ప్రక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించినట్టు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే నియమ నిబంధనలు.. ఆర్టీసీ ఉద్యోగులకు కూడా వర్తిస్తాయన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లకు పెంచుతున్నట్టు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 330 కోట్ల ఆర్థిక భారం పడనుందని.. దానిని ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. బస్సు చార్జీల నియంత్రణకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు.

ఆశా వర్కర్ల వేతనాల పెంపునకు కేబినెట్ ఆమోదం..

ఆశా వర్కర్ల వేతనం పెంపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి తెలిపారు. ఆశా వర్కర్ల వేతనం రూ. 3 వేల నుంచి రూ. 10 వేలకు పెంపు నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఆటోవాలాలు, ట్యాక్సీ డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రంలోని 4 లక్షల మంది ట్యాక్సీ, ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు.

# నా పాత్రలో ఆమె నటిస్తే బాగుంటుంది



వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన తెలుగు తేజం పీవీ సింధు బయోపిక్‌ను తెరకెక్కించే ప్రయత్నాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నటుడు సోనూ సూద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. అయితే ఈ చిత్రంలో సింధు పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై విపరీతమైన చర్చ జరుగుతుంది. సింధు పాత్రకు సంబంధించి పలువురు నటీమణుల పేర్లు సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్నాయి. ప్రముఖ నటి సమంత తెరపై సింధుగా కనిపించనున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే మీ పాత్రలో ఎవరు నటిస్తే బాగుంటుందని జాతీయ మీడియా సింధును ప్రశ్నించింది. దీనికి సమాధానం ఇచ్చిన సింధు బాలీవుడ్ భామ దీపికా పదుకోన్ పేరు చెప్పింది. తన పాత్రలో దీపికా పదుకోన్ నటిస్తే బాగుంటుందని పేర్కొంది. దీపికా బ్యాడ్మింటన్ బాగా ఆడుతుందని.. మంచి నటి కూడా అని కితాబిచ్చాంది. కానీ నిర్మాతలదే తుది నిర్ణయమని స్పష్టం చేసింది. తాను వారి నిర్ణయానికి గౌరవమిస్తానని తెలిపింది. ప్రస్తుతం దీపికా కబీర్‌ఖాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తుంది. ఈ చిత్రంలో జనవరి 2020లో ప్రేక్షకులు ముందుకు రానుంది. కాగా, దీపికా తండ్రి ప్రకాశ్ పదుకోన్ మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ అన్న సంగతి తెలిసిందే. దీపికా కూడా టీనేజీలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో రాణించింది. ఆ తర్వాత బ్యాడ్మింటన్‌కు గుడ్ బై చెప్పి సినీ రంగంలోకి ప్రవేశించింది.

## రాజకీయకక్ష సాధింపునకు డీకే అరెస్టు మరో ఉదాహరణ : రాహుల్

న్యూఢిల్లీ : మనీలాండరింగ్ కేసులో అరెస్టైన కాంగ్రెస్ నేత డీకే శివకుమార్‌కు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మద్దతుగా నిలిచారు. కేంద్రం చేస్తున్న రాజకీయ కక్షసాధింపు కు మరో ఉదాహరణ అని రాహుల్ ట్వీట్‌లో మండిపడ్డారు. ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థల మాధ్యమంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా నాయకులను టార్గెట్ చేస్తోందని మండిపడ్డారు. డీకే శివకుమార్ అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగమే. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు అని రాహుల్ ట్వీట్‌లో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత, ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్‌ను మనీ లాండరింగ్ కేసుతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ఈడీ అధికారులు మంగళవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రిని కలిసిన విశాఖ ఓక్రిడ్జ్ విద్యార్థులు



భీమునిపట్నం : విశాఖపట్నం కి చెందిన ఒక్రిడ్జ్ అంతర్జాతీయ పాటసాల విద్యార్థులు చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ ని మరియు గవర్నర్ అనసూయ ఊకే ని కలిసి అంబులెన్స్ కి దారి ఇవ్వటం అనే ప్రతిష్టాత్మిక ఆలోచనను వారికి వివరించారు. పన్నెండవ తరగతి విద్యార్డులు కాపిష్ మరియు ప్రియాంక లు మాట్లాడుతూ మా సొంత ఊరు అయిన రాయిపూర్ లో మేము చాలా రోడ్ ప్రమాదాలు చూసాం ప్రమాదం జరిగిన వెంటనే రావాల్సిన అంబులెన్స్ లు ప్రదాన కూడలి వద్ద ట్రాఫిక్ లో చిక్కు కొని సమయానికి చేరు కోలేక పోయాయని కొన్ని సారులు చావు బ్రతుకుల మద్య దూరం ఒక్క నిమిషం కూడా కావచ్చని అన్నారు.విశాఖపట్నం ఓక్రిడ్జ్ పాటశాల లో క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ ని కలవటం మాజీవితంలో ఒక మలుపు అని తెలిపారు.ఏ అంబులెన్స్ అయినా ప్రమాద స్థలానికి పదిహేను ఇరవై నిమిషాల వ్యవది లో చేరుకోవాలి కానీ దీనిని అచరించటం పెరిగిణ రద్దీ వల్ల వాహన దారులు క్రమ శిక్షణా రాహిత్యం వల్ల కష్ట సాధ్యంగా మారిందని అన్నారు. చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ విద్యార్థులు తో మాట్లాడుతూ అంబులెన్స్ కి దారి ఇవ్వటం అనే మహాయజ్ఞం లో మరింత మంది పాల్గొనాలని ఇది జాతీయ స్థాయి లోకి విద్యార్థులే తీసుకొని వెల్లి త్వరలోనే ఇంకా ఎక్కువ మంది ఇందులో పాలుపంచు కోవాలని ఆశాబావం వ్యక్తం చేశారు.విద్యార్థులకు విలువలతో క్రమశిక్షణ తో కూడిన విద్యను అందిచాలని అన్నారు .కేవలం వీటి తోనే విద్యార్థిని మంచి పౌరుడి గా తీర్చి దిద్దగలమని అన్నారు . పాటసాల డైరెక్టర్ నలిన్ శ్రీవత్సవ్ మాట్లాడుతూ మూడు నెలలో పదకొండు వేల మూడు వందల మందిని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చెయటానికి విద్యార్థులు శ్రమ అవలంబించిన విదానాలను ముఖ్య మంత్రి కి వివరించారు.విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఇతరలకు కూడా అంబులెన్స్ కి దారి ఇవ్వటం ఎంతో ప్రాముఖ్య మో తెలిపే ప్రయత్నం చేసారని చెప్పారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఆయుష్ ప్రజాపతి హర్ష పద్మిని కసిష్ పద్మిని జాహ్నవి రావు,నైతక్ బన్సాల్ పాటసాల డైరెక్టర్ లు రవిశంకర్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ పట్ల అవగాహన కల్పించాలి

## జెసి-2 ఎమ్.వి.సూర్య కళ



విశాఖపట్నం: స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పట్ల ప్రజలందరికీ అవగాహన కలిగించాలని సంయుక్త కలెక్టర్ -2 ఎమ్.వి.సూర్య కళ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 39;స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్- 201939; కార్యక్రమ నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. పూర్తి గుణాత్మకం ఆధారంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు, జిల్లాలకు ర్యాంకులుఇస్తారని స్వచ్ఛత, శుభ్రత లను బట్టి ఈ ర్యాంకులు ఉంటాయి అన్నారు. ఈ ర్యాంకింగ్ లలో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. కాబట్టి స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ యాప్ గా+2019 ద్వారా ప్రజల యొక్క అభిప్రాయాలను తెలుపవలసినదిగా వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నుండి పాఠశాలలు, అంగన్వాడీలు వంటి బహిరంగ ప్రదేశాల స్థాయి సర్వేలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు బజార్లు, పంచాయతీల స్వచ్ఛత పరిశీలన ఉంటుందన్నారు. కార్యక్రమం పట్ల పౌరుల అవగాహన, కార్యక్రమం మెరుగుపరచడానికి సలహాలు, సూచనలు తీసుకుంటారని చెప్పారు. ఆన్‌లైన్ ఫార్మాట్‌ల ద్వారా పారిశుద్ధ్య స్థితిపై స్వీయ అభిప్రాయసేకరణ ,ప్రత్యక్షంగా ద్వారా బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య స్థితిని నిర్ధారించడం, గ్రామ పంచాయతీలు, ముఖ్య ప్రభావశీలులు మరియు పౌరుల అభిప్రాయాన్ని ఎక్కువగా పొందవలసి ఉంటుందన్నారు. సేవా విధానంలో ప్రగతికి 35 శాతం, ప్రత్యక్ష వీక్షణ ద్వారా 30 శాతం, పౌరుల అభిప్రాయ సేకరణకు 35 శాతం మార్కులు ఉంటాయని వెల్లడించారు. గ్రామీణ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజినీర్ రవికుమార్ మాట్లాడుతూ ఎస్.ఎస్.జి-2019 యాప్ ద్వారా విద్యార్థులు గృహిణులు ఉద్యోగులు స్వచ్ఛంద సేవా సంస్థల వారు పెద్ద సంఖ్యలో యాప్ సర్వే లో పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. యాప్ ఓపెన్ చేసి రాష్ట్రం జిల్లాను సెలెక్ట్ చేయాలని, తర్వాత అందులో సూచించిన అంశాల వారీగా వారి అభిప్రాయాలను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రమణ మూర్తి, డి పి ఓ వి కృష్ణ కుమారి, డి ఈ ఓ బి లింగేశ్వర రెడ్డి, డిఆర్డిఏ పిడి డి వి మల్లికార్జున్ రావు శిశు సంక్షేమ శాఖ పీడీ ఏ విజయ, ఏ డిఎంఅండ్హెచ్ఓ ఎన్. వసుంధర, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ జి రామారావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నసమారాధన



*12వ వార్డులో..*

వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవములు సందర్భంగా 12వ వార్డు శాంతిపురంలో బొడ్డేటి కుమార్ యూత్ వారి ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, 12వార్డు అధ్యక్షులు ముత్యం సూర్యారావు, పోతు సత్యనారాయణ, సింగంపల్లి దేముడు, రాము,12వ వార్డు నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నక్కవానిపాలెం: 14వ వార్డు నక్కవానిపాలెంలో సాయి గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో జరిగిన అన్నసమారాదన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, 14వ వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి, జి.వి. రమణా రెడ్డి, యస్.పద్మా రెడ్డి, గుడ్ల భాస్కర్ రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి, అశోక్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, సీతా కుమారి, 14వ వార్డు నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం న్యాయ కళాశాల అడ్మిషన్లు

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల స్కూల్ ఆఫ్ లా 2019-20 విద్యా సంవత్సరానికి న్యాయ విద్యా కోర్సులకు అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతితో నిర్వహిస్తున్న న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశానికి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారని అమె పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్ఎల్‌బి (ఆనర్స్) కోర్సును, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తో కలసిన ఎల్ఎల్‌బి ఆనర్స్ కోర్సును, మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సును, ఏడాది కాలవ్యవధి గల ఎల్ఎల్ఎమ్ (సైబర్ ఫోరెన్సిక్, మేరీటైమ్, సర్వే & రెవెన్యూ లా ) కోర్సును నిర్వహిస్తున్నారు.

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2019) లేదా లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్‌శాట్-2019) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై కోర్సులలో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు.అలాగే లాసెట్-2019 లో ఉత్తీర్ణత సాధించనవారు ప్రవేశం పొందవచ్చునన్నారు.

# క్యాన్సర్ భాధితునకు సీఎం సహాయనిధి అందజేత



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వున్నా కుందుల అప్పారావు క్యాన్సర్ వ్యాధితో కొన్ని నెలలుగా బాధపడుతున్నారు. వారి కుటుంబ సభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త కే కే రాజుకి విషయం తెలియజేశారు.. కేకే రాజు త్వరితగతిన స్పందించి సీఎం సహాయనిధి నుంచి 1,20,000 రూపాయలు మంజూరు చేయించి, విశాఖ యంపీ ఎంవీవీ సత్యనారాయణ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.. సీఎం వైఎస్ జగన్‌కి, కేకే రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.. సందర్భంగా కే.కే రాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేనటువంటి వ్యాధులతో ఎవరైనా బాధపడితే కచ్చితంగా సీఎం సహాయనిధి నుండి ఆదుకుంటామని తెలిపారు.. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు సనపల చంద్రమౌళి, బాబా, మరియు నగర నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్‌కు ఘన స్వాగతం



విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యదర్శి నరవ పైడిరాజు, బుచ్చా రామిరెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు

# "భవిష్య మార్గదర్శులు" గురువులు

## యం.పి. ఎం.వి. సత్యనారాయణ



విశాఖ సిటీః గురువులు భావితరాలకు మార్గదర్శులని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ అభివర్ణించారు.

సీతమ్మధార విజెఎఫ్ వినోదవేదికలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వహిస్తున్న "బాలల భారతనాట్య సదస్సు"ను బుధవారం ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా గురువులు వేసిన బాటను తప్పని వారు తప్పక ఊహించని ఫలితాలను అందుకోగలరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశ, విదేశీ సాంప్రదాయ నృత్యాల పట్ల చిన్నారుల్లో అవగాహన కల్గిస్తూ వారిచే అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలిచ్చేందుకు కృషి చేస్తున్న స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకు లను యంపి. ఎం.వి.వి. సత్యనారాయణ అభినం దించారు.

విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సృజనాత్మకత ఉంటే సత్ఫలితాలతో చక్కని గుర్తింపును పొందగలరని అన్నారు. బంగ్లాదేశానికి చెందిన ప్రియాంక సర్కార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోల్‌కతాలో భరతనాట్యంలో నైపుణ్యం సంపాదించి మళ్ళీ భారత బాలలకే భరతనాట్యంలో శిక్షణ ఇస్తుండటం గర్విస్తున్నానన్నారు.

నిర్వాహక సంస్థ అధ్యక్షులు, కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రియాంక సర్కార్‌ను సత్కరించి శిక్షణ పొందు తున్న బాలలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందిం చారు.

ఈ కార్యక్రమంలో విజెఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఎస్ఇ ఫైనల్ ఫలితాలలో శ్రీచైతన్య ఆలిండియా రికార్డ్



విశాఖ సిటీః 2018-19 విద్యా సంవత్సరానికి గాను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎన్‌టిఎస్ఇ ఫైనల్ పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, వైజాగ్ జోన్ నుంచి 24 మంది విద్యార్థులు అర్హత సాదించారని వీరిలో ఒక్క విశాఖపట్నం నుండే 19 మంది శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికయి, విశాఖపట్నంలో మరే ఇతర విద్యాసంస్థలకి సాధ్యంకాని రీతిలో సంచలన విజయం సాధించారని శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.ఎమ్.వి.సురేష్ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ డా బి.యస్.రావు మాట్లాడుతూ ఎన్‌టిఎస్ఇ ఫైనల్ పరీక్ష ఫలితాలలో అత్యధికంగా 112 మంది శ్రీచైతన్య విద్యార్థులు స్కాలర్షిప్ పొందడానికి అర్హత సాధించారని, మొట్టమొదటి సారిగా ఒకే విద్యాసంవత్సరం నుండి మరియు ఒకే విద్యాసంస్థ నుండి దేశవ్యాప్తంగా ఇంత మంది విద్యార్థులు ఎంపిక కాలేదని ఆయన తెలిపారు. మొత్తం 112 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 62 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.

శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగ శ్రద్ధ, మైక్రోబెల్ టీచింగ్, మరియు సి-ఐపియల్, యమ్.పి.ఎల్, ఐకాన్, సి-బ్యాచ్ మెడికాన్ వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని, ఈ ఫలితాల ద్వారా శ్రీచైతన్య స్కూల్ దేశవ్యాప్తంగా మరోమారు నెం.1 స్కూల్గా నిలిచిందని ఆమె తెలిపారు.

శ్రీచైతన్య స్కూల్ రామ్‌నగర్ బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్ర ఎ.జి. ఎమ్-ఎమ్.వి.సురేష్ సెలక్షన్స్ సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# 6న డయల్ యువర్ యూనివర్సిటీ

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# న్యాయవాది రవిశంకర్‌కు డాక్టరేట్



ఆంధ్ర విశ్వకళాపరిషత్: నగరానికి న్యాయవాది కొల్లూరు రవిశంకర్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో డాక్టరేట్ ఉత్తర్వులను రవిశంకర్‌కు అందజేసి అభినందించారు. న్యాయ కళాశాల ఆచార్యులు డి.సూర్య ప్రకాశ రావు పర్యవేక్షణలో ' జెండర్ జస్టిస్- ఏ క్రిటికల్ లీగల్ స్టడీ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు హిందూ వుమెన్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. హిందూ వివాహ చట్టం, మహిళలు, లింగ సమాన న్యాయం, సమకాలీన మార్పులపై పరిశోధన జరిపారు. ప్రముఖ న్యాయవాది కె.వి రామ్మూర్తి దగ్గర జూనియర్‌గా రవిశంకర్ పనిచేశారు. రవిశంకర్‌కు డాక్టరేట్ లభించడం పట్ల రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కె.రామజోగేశ్వరరావు, ఎస్.కృష్ణమోహన్, బైపా అరుణ్ కుమార్, పి.నరశింగ రావు, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గొరుసు మహేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కరమాని కొండబాబు, సీనియర్ న్యాయవాది కె.వి రామ్మూర్తి, వేదుల శ్రీరామమూర్తి, ఎ.శివతేజ తదితరులు అభినందించారు.

# భూ సేకరణకు చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ అధికారులకు ఆదేశం



విశాఖపట్నం: భూ సేకరణకు చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆనందపురం - అనకాపల్లి జాతీయ రహదారిపై జాయింట్ కలెక్టర్, ఎన్.హెచ్. అధికారులు, సంబంధిత ఆర్డీవో లతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య లేని భూములకు తక్షణమే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు. ఈ ప్రాజెక్టు లో ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, గాజువాక, అనకాపల్లి మండలాలు ఉన్నాయని, మండలాల వారీగా సమస్యలు ఉన్న గ్రామాల జాబితా తయారు చేయాలని చెప్పారు. ఆర్డీఓ లు, తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేయాలని ఎన్. హెచ్. అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని జె.సి. ఎల్. శివ శంకర్ కు తెలిపారు. అనకాపల్లి - ఆనందపురం జాతీయ రహదారి విస్తరణలో జివిఎంసి కి సంబంధించిన పైపులైన్లు ఉన్నాయని, వీటిని వేరే ప్రాంతానికి మార్చడానికి ఎస్. ఇ. ని పంపించి ప్రతిపాదనలు తయారు చేయించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన కు ఫోన్ లో చెప్పారు. అనకాపల్లి దగ్గర శంకరం వద్ద కూడా పైపులైన్లు ఉన్నాయని వాటిని కూడా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, సింహాచలం ఇ.ఓ మరియు ఇన్ చార్జ్ విశాఖపట్నం రెవెన్యూ డిజనల్ అధికారి ఎం వెంకటేశ్వరరావు, అనకాపల్లి ఆర్డీవో జె. సీతారామారావు, జాతీయ రహదారి ప్రాజెక్టు డైరెక్టర్ శివ శంకర్, మేనేజర్ ప్రశాంత్ మిశ్రా, జి. సెక్షన్ పర్యవేక్షకులు బివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

### వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా

# రిజిస్ట్రార్‌కు అదనపు బాధ్యతలు

## అర్ధశాస్త్ర విభాగాధిపతిగాను బాధ్యతలు



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ స్వీకరించారు. ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆచార్య కె.రామ మోహన రావు ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షునిగా వెళ్లడంతో తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రిజిస్ట్రార్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. బుధవారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ వర్సిటీ ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను ఆచార్య కె.రామ మోహన రావు నుంచి స్వీకరించారు. ఏయూ అర్ధశాస్త్ర విభాగాధిపతిగాను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రిజిస్ట్రార్ విభాగాధిపతిగా అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.



విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నగర 41వ వార్డు యువనాయకుడు కారిక్ కుట్టా

# పాక్ భూమిని చీల్చుకు వచ్చిన హనుమంతుడు... కరాచీలో పురాతన విగ్రహాలు లభ్యం

కరాచీ: పాకిస్తాన్‌లో అతిపెద్ద పట్టణంగా పేరొందిన కరాచీలోని ఒక ఆలయం తవ్వకాల్లో అత్యంత విలువైన పురాతన విగ్రహాలు లభ్యమయ్యాయి. మీడియాకు అందిన సమాచారం ప్రకారం కరాచీలోని సెల్జర్ బజార్‌లో నెలకొన్న పంచముఖ హనుమాన్ మందిరం తవ్వకాల్లో ఈ విగ్రహాలు బయటపడ్డాయి. ఇవి ఎంతో విలువైనవిగా తెలుస్తోంది. ఈ విగ్రహాలను అమూల్యమైన రాయితో రూపొందించారు. ఈ విగ్రహాలపై సింధూరం ఆనవాళ్ల కూడా కనిపిస్తున్నాయి. ఈ విగ్రహాలలో హనుమంతుడు, గణేశుడు, నంది మొదలైనవి ఉన్నాయి. ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా తవ్వకాలు జరుపుతుండగా అక్కడి పనివారికి ఈ విగ్రహాలు లభ్యమయ్యాయి. ఈ విగ్రహాలు 15 వందల సంవత్సరాల క్రితం నాటివిగా తెలుస్తోంది.



# విజయభాను సంపాదకీయం

## ఆందోళనకరంగా ఆర్థిక పరిస్థితి

దేశ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లనే ఈ దుస్థితి ఏర్పడ్డదని, దీనిని వెంటనే చక్కదిద్దాలని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చెప్పిన హితవాక్యాలను కేంద్ర ప్రభుత్వ పెద్దలు పెడచెవిన పెట్టడం సమంజసం కాదు. బీజేపీ నాయకత్వం వాస్తవ పరిస్థితులను గుర్తించకపోగా, మన్మోహన్‌సింగ్‌పైనే ఎదురుదాడి చేయడం సబబు కాదు. మన్మోహన్ కాలంలో దేశం ఆశించిన అభివృద్ధి సాధించలేదనీ, ఆయన అవినీతిపరుల చేతిలో కీలుబొమ్మగా మారారని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. మోదీ ఆర్థిక విధానాలు దేశాన్ని ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థికవ్యవస్థల సరసకు తీసుకుపోతున్నాయని, ప్రపంచ పరిస్థితి బాగా లేకున్నా భారత ఆర్థికరంగం చక్కగా ఉన్నదని సంబిత్ పాత్ర సమర్థించుకున్నారు. మోదీ ప్రభు త్వం గత పాలనలో అమలుచేసిన పెద్ద నోట్లరద్దు, జీఎస్టీ తదితరమైన నిర్ణయాల వల్లనే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది పడ్డదని కూడా ఆయన వాదించారు. మోదీ పాలనలో గత ఆరేండ్లలో దృఢమై న ఆర్థికవ్యవస్థ నెలకొల్పినట్టు ఆయన చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. బీజేపీ ఈ విధంగా చెప్పుకుంటున్న తీరే దేశవ్యాప్తంగా విజ్ఞులకు ఆందోళన కలిగిస్తున్నది. దేశ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందనేది కండ్లముందు కనిపిస్తూనే ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఈ అధ్వాన్న స్థితిని అంగీకరిం చి, చక్కదిద్దాలని వారు కోరుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితిని గుర్తించకుండా, దేశం వెలిగిపోతున్నదని భావిస్తే, పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం ఉన్నది. మన్మోహన్‌సింగ్‌ను ఎద్దేవా చేసినంత మాత్రాన ఆర్థికపరిస్థితి అంతా చక్కగా ఉన్నదని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ప్రతిపక్ష నేత అయిన మన్మోహన్‌సింగ్ సూచనలు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు రుచించకపోవచ్చు. ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఇవ్వకపోయినా ఆర్థికరంగంలో కనిపిస్తున్న విపరీత పోకడలను గుర్తించనట్టుగా మాట్లాడటం మంచిదికాదు. బిస్కెట్ పరిశ్రమ మొదలుకొని ఆటోమొబైల్ వరకు అన్నిరంగాలు కుదేలయ్యాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండూ సంక్షోభంలో పడ్డాయి. అటు పెట్టుబడులు తగ్గాయి, ఇటు కొనుగోళ్ళు క్షీణించాయి. దేశంలో వినియోగం లేదు, ఎగుమతుల రంగం చక్కగా లేదు. ఉత్పత్తి నిలిచి ఉద్యోగాలు పోతున్నాయి. నిర్మాణరంగం స్తంభించిపోయింది. ప్రముఖ ఆర్థికవేత్త, దేశంలో ఆర్థిక విప్లవాత్మ క సంస్కరణలు ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ వ్యాఖ్యలను రాజకీయ కోణం లో చూడకూడదు. ఆయన మాటలు రాజకీయ విమర్శల మాదిరిగా కాకుండా నిర్దిష్టంగా ఉన్నా యి. దేశ ఆర్థికవ్యవస్థ తీవ్ర ఆందోళనకరస్థితిలో ఉందని ఆయన హెచ్చరించారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీల దెబ్బ నుంచి ఆర్థిక వ్యవస్థ ఇంకా కోలుకోలేదు. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా, పట్టించుకోకపోవడం సరికాదని ఆయన హితబోధ చేశారు. గత త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు ఐదు శాతం ఉండటం మన ఆర్థికవ్యవస్థ సుదీర్ఘ మందగమనానికి సూచిక అని ఆయన వివరించారు. భారత్‌కు వేగంగా అభివృద్ధి చెందే శక్తి ఉన్నది కానీ అన్నిరంగాల్లో మోదీ ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల ఈ మందగమనానికిదారి తీసిందని అన్నారు. ఆర్థికదుస్థితి సహజంగా వచ్చింది కాదని, ప్రభుత్వ తప్పిదాల వల్లనే ఏర్పడ్డదనేది మన్మోహన్ వాదన. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు తొందరపాటుతో జరిగిందని కూడా ఆయన అన్నారు. మోదీ పాలనలో సాగినది ఉపాధి కల్పన లేని అభివృద్ధి అని కూడా వ్యాఖ్యానించారు. ఒక్క ఆటోమొబైల్ రంగంలోనే మూడున్నర లక్షల ఉద్యోగాలు పోయాయని ఆయన ఉదహరించారు. అవ్యవస్థీకృత రంగంలోని శ్రామికుల మీద ఈ దుష్ప్రభావం ఇంకా ఎక్కువగా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులపై మన్మోహన్‌సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలకు కేంద్ర ప్రభుత్వం లేదా బీజేపీ నుంచి స్పష్టమైన సమాధా నం రానేలేదు. మన్మోహన్ పాలనపై ప్రతిదాడి చేసి తప్పించుకునే ప్రయత్నం మాత్రమే బీజేపీ స్పందనలో కనిపించింది. యువతను, రైతులను, వ్యవసాయ కూలీలను, వ్యాపారులను, బలహీన వర్గాలను ఆదుకోవలసిన అవసరం ఉన్నదన్న మన్మోహన్ సూచనను బీజేపీ సదుద్దేశంతో స్వీకరిస్తే ఆయావర్గాలకు ధైర్యం కలిగేది. ప్రతిపక్ష నేత అయిన మన్మోహన్‌సింగ్ సూచనలు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు రుచించకపోవచ్చు. ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఇవ్వకపోయినా ఆర్థికరంగంలో కనిపిస్తున్న విపరీత పోకడలను గుర్తించనట్టుగా మాట్లాడటం మంచిదికాదు. బిస్కెట్ పరిశ్రమ మొదలుకొని ఆటోమొబైల్ వరకు అన్నిరంగాలు కుదేలయ్యాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండూ సంక్షోభంలో పడ్డాయి. అటు పెట్టుబడులు తగ్గాయి, ఇటు కొనుగోళ్ళు క్షీణించాయి. దేశంలో వినియోగం లేదు, ఎగుమతుల రంగం చక్కగా లేదు. ఉత్పత్తి నిలిచి ఉద్యోగాలు పోతున్నాయి. నిర్మాణరంగం స్తంభించిపోయింది. వేగంగా కదిలే వినియోగ వస్తువుల కొనుగోళు ళ్ళ కూడా తగ్గిపోయాయి.

## నాతవరంలో ఘనంగా అయ్యన్న జన్మదిన వేడుకలు



నాతవరం : నాతవరం తెలుగు యువత ఆధ్వర్యంలో బుధవారం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు.

అనంతరం అయ్యన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు బైక్‌లపై ర్యాలీగా నర్సీపట్నం వెళ్లారు. ఈ కార్య క్రమంలో మండలంలో పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విశాఖపట్నం : వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్శిటీ వై.యస్.ఆర్. విగ్రహానికి పూలదండ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వై.యస్.ఆర్.సి.పి. నగర అధ్యక్షులు సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, అక్కరమాని వెంకట్రావు, రెక్టార్ ప్రొ. ప్రసాద్ రావు, రిజిస్ట్రార్ ప్రొ.క్రిష్ణమోహన్, రాజనీతిశాస్త్ర విభాగాధిపతి పి.ప్రేమానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులు జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ పుస్తకాలు పంపిణీ చేయటం జరిగింది. వై.యస్. ఆర్. సేవాస్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అడుగు జాడల్లో వై.యస్.జగన్ మోహన్ రెడ్డి 3 నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని విద్యార్థి విభాగం అధ్యక్షులు కాంతారావు అన్నారు. ఫీజురీఎంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, 108 లాంటి పథకాలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉన్నారని అన్నారు. వై.యస్. ఆర్. సువర్ణయాగం వై.యస్.జగన్ అన్నతో సాధ్యమని, దానిలో భాగమే నవరత్నాల పథకాలు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం ఏ.యూ. అధ్యక్షులు బి.మోహను, రాష్ట్ర కార్యదర్శి ఎం.కళ్యాణ్, కె.ధీరజ్, విద్యార్థి నాయకులు కె.సుధీర్ పాల్, క్రాంతికిరణ్, రంజిత్, నవీన్, ప్రసాద్, అభి, సాయిక్రిష్ణ సంజయ్, విజయ్, పవన్, అనిల్ , శంకర్, రమణ, నరేష్ రెడ్డి, చరణ్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదప్రజలు పాలిట గొప్పవరం సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే చేతులు మీదుగా బాధితుల కుటుంబానికి అందజేత



పరవాడ : పరవాడ గ్రామానికి చెందిన సంతోష్ శ్రీదేవికి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో వైద్య సహాయం నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి 80 వేల రూపాయలు మంజూరు అయింది. దీంట్లో భాగంగా బుధవారం పరవాడ కార్యాలయంలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ 80 రూపాయలు సంబంధించి ప్రోసేడింగ్ పత్రాన్ని ఆమె భర్త సూర్యప్రకాశరావుకు అందజేసారు. అలాగే వాడచీపురపల్లి గ్రామానికి చెందిన రాజాన అప్పారావు కు వైద్య సహాయం నిమిత్తం 80 వేలు రుపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది మంజూరు అయ్యంది. దీనికి సంబంధించిన ప్రోసేడింగ్ పత్రాన్ని ఆమె భార్య నూకాలమ్మకు ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.అనంతరము అయన మాట్లడుతూ పేదప్రజలు పాలిట గోప్ప వరము ముఖ్యమంత్రి సహాయ నిది అని ఈసందర్భంగా అయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు ,మండల పార్టీ అధ్యక్షులు సిరపురపు అప్పలనాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రామునాయుడు ,వెన్నెల సన్యాసిరావు, బురద రాజు, బొద్దపు చిన్నారావు ,పైల అప్పలనాయుడు, వెన్నెల అప్పారావు, బొండా కనకారావు , బూస రాజు, గొర్లి ఎరుకునాయుడు, తాతాజీ తదితరులు పాల్గాన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత




భీమునిపట్నం: భీమిలి మండలం తాళ్లవలస శివారు చిట్టెళ్ల అగ్రహారం వద్ద 950 కేజీల పి డి ఎస్ బియ్యం ఆటోలో తరలిస్తుండగా ఎం.ఆర్ .ఓ. వెంకట రమణ, వి.ఆర్.ఓ పోలీసులు పట్టుకున్నారు.

## అమిత్ షాకు సర్జరీ

### అహ్మదాబాద్‌లోని కేడీ ఆస్పత్రిలో చికిత్స

### మెడ వెనుకభాగంలో లింఫోమా తొలగింపు

న్యూఢిల్లీ : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అస్వస్థతకు గురవ్వడంతో అహ్మదాబాద్‌లోని కేడీ ఆస్పత్రి వైద్యులు ఆయనకు చిన్నపాటి సర్జరీ చేశారు. అమిత్ షాకు చికిత్సలో భాగంగా పరీక్షించిన వైద్యులు.. ఆయన మెడ వెనుక భాగంలో మైనర్ సర్జరీ నిర్వహించి లింఫోమాను తొలగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## 14న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.బబిత



శ్రీకాకుళం: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీన జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ యం.బబిత పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో గోడపత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్వర మరియు సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని ఆమె అభివర్ణించారు. కావున కక్షిదారులుఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ( తే13.07.2019దీన నిర్వహించబడిన ) జిల్లావ్యాప్తంగా 746 పెండింగ్ కేసులతో పాటు 135 ప్రీలిటిగేషన్ కేసులను రాజీచేయడం జరిగిందని వివరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ( తే14.09.2019దీన నిర్వహించనున్న ) జిల్లావ్యాప్తంగా 742 రాజీపడనున్న కేసులతో పాటు భూసేకరణకు సంబంధించిన కేసులు కూడా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కేసుల పరిష్కారం కోసం 12 నుండి 15 బెంచ్ లను జిల్లాలో ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా కోర్టుల సముదాయం నందు మరియు ఆమదాలవలస, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి, నరసన్నపేట, పాలకొండ, టెక్కలి, పలాస, సోంపేట, పాతపట్నం, రాజాం, కొత్తూరు, పొందూరు కోర్టుల సముదాయాలలో కూడా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సెక్షన్ -138 నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్స్ యాక్టు కేసులు, మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, ఫ్యామిలి, లేబర్, ప్రభుత్వ భూసేకరణ, సివిల్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ మరియు వాటర్ బిల్లుల కేసులు, సర్వీస్ మేటర్స్ కేసులు , పాత పెండింగ్ కేసులు మరియు ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె సూచించారు. కావున కక్షిదారులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని రాజీమార్గం ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె ఈ సందర్భంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయలక్ష్మి, ఫస్ట్ అడిషనల్ జడ్జి వి.యస్.ఆంజనేయమూర్తి, ఫ్యామిలీ కోర్ట్ కమ్ థర్డ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ పి.అన్నపూర్ణ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ పి.వి.ప్రసాదరావు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ సిహెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆర్.శాంతిశ్రీ , జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షులు శిష్టు రమేశ్, ఉపాధ్యక్షులు జి.రాధారాణి, కార్యదర్శి జి.యస్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీకి పూర్వవైభవం తీసుకు వస్తా

### వైసీపీ మాజీ నాయకులు సీయ్యారి దొన్ను దొర




అనంతగిరి : అధికార వైసీపీకి మొదటి షాక్ తగిలింది. బుధవారం ఉదయం విశాఖ జిల్లా అరకు నియోజకవర్గం నేత దొన్ను దొర, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి తెదేపాలోకి సాదరంగా ఆహ్వానించారు. అరకులో తెదేపాకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అంతా సమష్టిగా కష్టపడతామని చెప్పారు. దొన్ను దొర గత ఎన్నికల్లో వైకాపా తిరుగుబాటు అభ్యర్థిగా పోటీచేసి రెండో స్థానంలో నిలబడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో తమ పార్టీ పాలనలో పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకూ ఏమేం కావాలో అన్ని కార్యక్రమాలకూ శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. పండగల పూట కానుకలు పంపిణీ చేశామని.. ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే రూ.5లక్షల బీమా సైతం ఇచ్చామని గుర్తుచేశారు. రాష్ట్రంలో సిమెంట్ ధర కన్నా ఇసుక ధరే ఎక్కువైపోయిందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తంచేశారు. రూ.200లుగా ఉన్న పింఛనును రూ.2వేలు చేసిన ఘనత తెదేపాదేనన్నారు. ఇటీవల ఎన్నికల్లో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తే పింఛనును రూ.3వేలు చేసేవాళ్లమన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం రూ.250 మాత్రమే పెంచిందని.. అది కూడా సరైన సమయానికి ఇవ్వడంలేదని విమర్శించారు.

రాష్ట్ర అభివ ృద్ధిని ఎలా అడ్డుకోవాలనే ఈ ప్రభుత్వం ఆలోచిస్తోందని చంద్రబాబు విమర్శించారు. పేద వాడికి రూ.5లకు అన్నం పెడితే మీకెందుకంత కడుపుమంట అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్లను ఎందుకు మూసేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పేదలకు రుచికరమైన, పౌష్టికాహారం ఇవ్వాలనే సదుద్దేశంతోనే 200 క్యాంటీన్లలో రూ.5కే అన్నం పెట్టామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని నియోజకవర్గాల్లోనూ అన్న క్యాంటీన్లు పెట్టాలని అనుకున్నామన్నారు. తమ పార్టీకి పెద్ద బలం కార్యకర్తలేనన్నారు.

## ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించండి

### ప్రయాణీకులకు ఇబ్బందిలేకుండా చూడాలి .. విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ



విశాఖ సిటీః విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపు ప్రస్తుతమున్న స్లాట్ లకు బదులుగా మరో 6 స్లాట్‌లు కేటాయించాలని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కోరారు. ఈ విషయంపై నేవీ చీఫ్‌ను కలిసి మాట్లాడతాను అన్నారు.

ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ మీటింగ్‌లో భాగంగా ఆయన ఎయిర్‌పోర్ట్ సిబ్బందితో మాట్లాడారు. టెర్మినల్ పనులు నాణ్యతతో కూడి ,వేగవంతం అయ్యేటట్టు కార్యాచరణ గావించాలన్నారు. దీనిపై వచ్చేవారం వ్యక్తిగత తనిఖీ చేస్తానన్నారు. నాణ్యతా లోపం బయటపడినా లేక అంతర్జాతీయ ప్రమాణాలు పాటించక పోయినా తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. అలాగే ప్రస్తుతం ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించాలన్నారు. పలు బహుళ జాతి ట్రావెల్స్ కి సంబంధించి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ,తద్వారా ప్రయాణికులు లగేజ్‌తో హైవే వరకూ వచ్చి వారి గమ్యస్థానాలు చేరడం కష్ట తరం అవుతోందన్నారు. ఈ సమస్యకు త్వరలో చెక్ పెట్టేలా కార్యాచరణ చేయాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సు స్టాప్‌కి విమాన ప్రయాణ సమయాల్లో నడిపేలా పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాను అని హామీనిచ్చారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days విజయభాను క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19. పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

FINANCE
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్ Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

# టీడీపీకి మాజీ మంత్రి అయ్యన్న సోదరుడు సన్యాసిపాత్రుడు రాజీనామా


రాజీనామా లేఖను చూపిస్తున్న సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు సోదరుడు, నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు(జమీలు) బుధవారం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు ఆయన సతీమణి మున్సిపల్ మాజీ చైర్ పర్శన్ చింతకాయల అనిత, మరో పది మంది మాజీ కౌన్సిలర్లు, నూకాంబిక దేవస్థానం చైర్మన్ మాకిరెడ్డి అప్పారావు, హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్ రుత్తల చిన రమణ, రావణాపల్లి నీటి సంఘం అధ్యక్షులు లాలం చిన అప్పారావులు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం నర్సీపట్నం సిటీ క్లబ్‌లో రాజీనామా లేఖను విలేకర్లకు చూపించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సరైన గుర్తింపు, గౌరవం లేకే పార్టీని వీడామన్నారు. తమతో పాటు తన అనుచరులకు కూడా కనీస మర్యాద ఇవ్వలేదన్నారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని, నర్సీపట్నం పంచాయతీ సర్పంచ్‌గా, ఉప సర్పంచ్‌గా, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా, నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు నిర్వహించామని చెప్పారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటి స్తానని సన్యాసిపాత్రుడు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఫాల్గుణ పరామర్శ




అరకులోయ : అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పింపలగుడ గ్రామానికి చెందిన సాకేరి. రామూర్తి కుమారుడైన సాకేరి.మోహన్ కృష్ణ(7)పాడేరు సుండ్రు పుట్టు పాఠశాల నిర్వహకులు చితక బాదడంతో చనిపోయిన విష యం, సంఘటన తెలుసుకుని అరకు ఎమ్మెల్యే (అడవిపులి, మన్యం ముద్దుబిడ్డ) చెట్టి పాల్గుణ అరకు ఏరియా ఆసు పత్రికి మృతుని తల్లిదండ్రులకు ఇతర కుటుంబ సభ్యులకు పరా మర్శించారు. ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఐ.టి.డి.ఎ పీవోకి ఫోన్‌లో కోరారు.

# నిరుద్యోగులకు చేదు అనుభవం మిగిల్చిన సచివాలయ రాత పరీక్షలు

- ఉద్యోగ ప్రకటనతో కోట్లు దండుకున్న జగన్ ప్రభుత్వం
- ఉద్యోగ కల్పనలో ఇదే నా మీ చిత్తశుద్ధి
- ముఖ్యమంత్రిని ప్రశ్నించిన జై అనకాపల్లి సేన నాయకుడు కొణతాల సీతారాం

అనకాపల్లి : కొత్త ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన లతో తమకు మంచి రోజులు ప్రారంభం అయ్యాయని తాము కూడా ప్రభుత్వ ఉద్యోగం పొందే సువర్ణ అవకాశం లభించిందని, ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనుకున్న నిరుద్యోగులకు ఆదివారం ప్రారంభమై న రాత పరీక్ష పేపర్ అభ్యర్థులకు చుక్కలు చూపించిన వై నం పరీక్ష రాసిన వారికి చేదు అనుభవాన్ని మిగిల్చింది అని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం విమర్శించారు. గ్రామ సచివాలయం పేరుతో కొన్ని విభాగాలకు నిర్వహించిన పరీక్ష లు అచ్చం గ్రూప్ 1 మోడల్ లో అత్యంత కష్టతరంగా ఇవ్వడంతో మనం గ్రూప్స్ పరీక్షలు కు హాజరయ్యా మా అనే డైలమా లో పరీక్షలు రాసిన విద్యార్థులు ఉన్నారని అన్నారు.

ఈ పరీక్షలు ఉత్తీర్ణత అయ్యే కన్నా గ్రూప్ ల కు ప్రిపేర్ అయ్యి ఉంటే కలెక్టర్ లు ఇతర ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని విద్యార్థులు ఆలోచన కు చేరుకున్నారు అని తెలిపారు.

పరీక్షా పత్రం చూడగానే అసలు ప్రభుత్వానికి ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన లేనట్లు తెలుస్తోంది అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పై గా ఒక్కొక ధరఖాస్తు కు 200 రూపాయలు వసూలు చేసి కోట్లాది రూపాయల ను జగన్ ప్రభుత్వం నిరుద్యోగుల నుండి దోచుకున్నది అని విమర్శించారు.

గ్రామ వాలంటరీ ఇంట ర్వ్యూలలో కూడా నిరుద్యో గులు ఎంతో ఆశ పడి ఇంట ర్వ్యూలకు హాజరైతే వైసీపీ కార్యకర్తలకు పోస్టింగ్ ఇప్పిం చారని కనీసం గ్రామ సచి వాలయం పోస్టుల అయినా సాధిద్దాం అనుకున్న నిరు ద్యోగులకు అత్యంత కఠిన తరమైన గ్రూప్ తరహా పరీక్షలు నిర్వహించి జగన్ ప్రభుత్వం నిరుద్యోగులను మరోసారి దగా చేసిందని సీతారాం దుయ్య బట్టారు.

CHANGE OF NAME
I,CHITUMURI JOHN
S/o CHITUMURI DICKSON
Door No. 39-30-56
Gandhi nagar
Near Punjab Hotel,
MARRIPALEM,
VISAKHAPATNAM AP
Changed my old name
CHITUMURI JOHN
to New name
CHITUMURI JOHNSON
I request all to consider my name
CHITUMURI JOHNSON
S/o CHITUMURI DICKSON

## ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీ వారి ఆధ్వర్యంలో

# ఈనెల 9న యువతీ యువకులకు స్కిల్ కనెక్ట్ ఉద్యోగ మేళా

పెద్దాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కాలేజీ,పెద్దాపురం, తూర్పుగోదావరి జిల్లా నందు నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ కనెక్ట్ ఉద్యోగమేళా' కార్యక్రమం 09.09.2019 తేదిన ఉ.09.00 గంటల నుండి సా.4.00 గంటల వరకు నిర్వహిస్తుంది .ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంక్, అమరరాజా కంపెనీలు పాల్గొనుచున్నాయి. కావున 10వతరగతి నుంచి పీజీ పూర్తిచేసి 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరములలోపు యువతీయువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని తూర్పుగోదా వరి జిల్లా మేనేజర్ బి.ధేనుక నాయక్ తెలిపారు .కావున జిల్లాలో ఉన్న యువతీయువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేయ్యుకోగలరు. రిజిస్ట్రేషన్ కొరకు ఈక్రింది లింక్లో పేరు నమోదు చేసుకోగలరు. రిజిస్ట్రేషన్ లింక్ : ఏపీఎస్ఎస్‌డిసి.ఇన్‌లోకి వెళ్లి అక్కడ రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది లింక్లో పేరు నమోదు చేసు కోగలరు. రిజిస్ట్రేషన్ లింక్ : ఏపీఎస్ఎస్‌డిసి.ఇన్‌లోకి వెళ్లి అక్కడ రిజిస్టర్-క్యాండిడేట్ రిజిస్ట్రేషన్ పై క్లిక్ చేయాలి. ఇతర వివరము లకు చీబఎవతీ: 8688977277ను సంప్రదించగలరు.

## బాలలను ఇబ్బందులకు గురి చేస్తున్న

# 'స్టాపర్ల'ను తక్షణమే తొలగించండి : సిఆర్‌పిఎఫ్ డిమాండ్



విశాఖపట్నం: మద్దిలపాలెం ఆటోమోటివ్ జంక్షన్‌లో స్టాపర్లను ఇటీవల పోలీసులు ఏర్పాటు చేయడం వల్ల వందలాది మంది బాలలు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాం అన్నారు. బుధవారం స్టాపర్లు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని ఫోరం జిల్లా న్యూరో సైకియాట్రి విభాగం అధ్యక్షుడు డా.రమేష్‌బాబుతో కలిసి సందర్శించారు. వివిధ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాలల డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు నుండి స్టాపర్లు ఏర్పాటుతో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. అనంతరం డాక్టర్ గొండు శీతారాం మాట్లాడుతూ నూటికి తొంభైశాతం మంది స్టాపర్లను తక్షణమే తొలగించాలనే అభిప్రాయంతో ఉన్న విషయాన్ని పోలీస్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నామన్నారు. గతంలో కూడా ఇదే సెంటర్‌లో స్టాపర్లను ఏర్పాటు చేసినప్పుడు తాము తమ ఫోరం తరపున చేసిన పోరాటాలతో అప్పట్లో తొలగించారని గుర్తు చేశారు. తక్షణమే తొలగించకపోతే వివిధ రూపాల్లో తమ నిరసన తెలిపి విజయం సాధిస్తామన్న నమ్మకంతో ఉన్నామన్నారు. ఫోరం న్యూరో సైకియాట్రి విభాగం జిల్లా అధ్యక్షుడు డా.బి.రమేష్ మాట్లాడుతూ ఈ స్టాపర్ల ఏర్పాటు వల్ల బాలలు ఎన్నో ఇబ్బందులకు గురౌతారన్నారు. ప్రమాదాల సంఖ్యతో పాటు ఇసుక తోట జంక్షన్ వద్ద నున్న సిగ్నల్స్ వద్ద నిల్చి వుండే వాహనాల పొగ వల్ల బయటకు కనబడని వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. కేవలం ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళను ఆటోమోటివ్ జంక్షన్‌లో ఉంచితే అసలు సమస్య ఉండదన్నారు.

# నిరుపేద మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ



విశాఖపట్నం : ద్వారకానగర్, నెహ్రూ మార్కెట్, జివియంసి స్కూల్, జగ్గజ్జీవన్‌రామ్ విగ్రహం పక్కలైన్‌లో ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయం యందు నిరుపేద మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల 15లోగా కార్యాలయంలో సంప్రదించాలని, దరఖాస్తులను అందజేయాలని అధ్యక్షులు గంట్యాడ శంకర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ఇది మంచి అవకాశమని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అసోసియేషన్ అధికార ప్రతినిధి, మీసాల విజయలక్ష్మి ప్రచార కార్యదర్శి పులగపూరి ఆశాలత అనానరు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జి.శాంతకుమారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంపర లక్ష్మి, శిక్షణ అభ్యర్థులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అల్పాహారం

భీమునిపట్నం: భీమిలి వాస్తవ్యులు శంఖురభుక్త జోగారావు యువ భారత్ భీమిలి డివిజన్ పుట్టినరోజు సందర్భంగా మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేసారు. జోగారావు ను వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు

భీమునిపట్నం : స్థానిక 14 వార్డ్ రాయిప్పాలెం ప్రాదమిక పాటశాల విద్యార్థులకు విశాఖపట్నం సత్యసాయి సేవా ట్రస్ట్ వారి ఆద్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు.అనంతరం విద్యార్థు లకు కంటి గురించి జాగ్రత్తలు సలహాలు సూచనలు తెలిపారు. కళ్ళు ప్రపంచానికి వెలుగునిచ్చే దివ్యజ్యోతులు అని వాటి ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కళ్ళు బాగుండాలంటే ప్రతీరోజు క్యారట్, బొప్పాయి ,జామకాయలు వంటి ఆరోగ్యకరమైన తినాలని డాక్టర్ లు తెలిపారు.

## సైన్సు, మొక్కలు చెట్లపై

# డిజిటల్ బోధన


డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం వేములపూడి ఆదర్శ ప్రాథ మిక పాఠశాలలో బుధవారం 3వ తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా డిసిఆర్ ద్వారా సైన్సు, మొక్కలు, చెట్లు పాఠాన్ని విద్యార్థులకు వివరించారు.పాఠ్యాంశాన్ని ప్రధానోపాధ్యా యులు ఆళ్ల వరప్రసాద్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు 50సం॥ల స్వర్ణోత్సవ సభను

# జయప్రదం చేయండి

విశాఖపట్నం : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఏర్పడి 2020 మే 30నాటికి 50 వసంతాలు పూర్తవుతున్నది. ఈ సందర్భంగా నేడు గురువారం సా॥ 5గం॥లకు కళాభారతి ఆడిటోరియంలో రాష్ట్ర సభను నిర్వహిస్తున్నాం. దీనికి సిఐటియు ఆలిండియా ప్రధానకార్యదర్శి కా॥ తపన్‌సేన్, వాటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆలిండియా ప్రధానకార్యదర్శి కా॥టి.నరేంద్రరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కా॥ సిహెచ్.నర సింగరావు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారు.

ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా విశాఖ కార్మిక సంఘాలు, సభ్యులకు, కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

## కులం పేరుతో దళిత మహిళా ఎమ్మెల్యేకు

# తీవ్ర అవమానం



విశాఖసిటీ : వినాయక చవితిరోజు తాడికొండ వైఎస్సార్‌సీపీ మహిళా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని కులంపేరుతో దూషించి, దాడికి దిగిన టీడీపీ నేతలు ఆమె వినాయక విగ్రహం దగ్గరకు వస్తే వినాయకుడు మైలు పడిపోతాడని టీడీపీ నాయకులు ఆమెను మండపంలోకి రానివ్వకుండా అడ్డు కున్నారు. చంద్రబాబుకి, పవన్ కల్యాణ్‌కి ఈ దాడి కనబడుటలేదా అని అడుగుతున్నారు. దళితులను గౌరవించాలన్న ఒక వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని అని విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు రెయ్య వెంకటరమణ అన్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికైనా దళితులపైన దాడిని ఖండించకపోతు మీ పార్టీలను కలుపుకోండి అని రెయ్య వెంకటరమణ హెచ్చరించారు. ఒక ప్రకటన విడుదల చేశారు.

# గోవాడ షుగర్సులో నేడు ఎమ్మెల్యే ధర్మశ్రీకి ఘన సత్కారం

చోడవరం : గోవాడ సహకార చక్కెర కర్మాగారంలో నేడు (గురు వారం) షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్, కార్మికుల తరపున స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని ఘనంగా సత్కరించ నున్నట్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో కార్మిక సోదర, సోదరీమణులు పాల్గొనా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని నాలుగు మండలాలలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హాకీ అకాడమీకి

# యలమంచిలి విద్యార్థి ఎంపిక

యలమంచిలి రూరల్ : రాష్ట్ర స్పోర్ట్సు హాకీ అకాడమీకి యల మంచిలికి చెందిన విద్యార్థి బంగారి గణపతి ఎంపికైనట్లు స్థానిక వైహెచ్ఎ ప్రతినిధి గోపినాథ్ తెలిపారు. విశాఖపట్నం కొమ్మాదిలో రెండు నెలల కిందట జిల్లా ఛీప్ కోచ్ జూన్ గ్యాలి యేట్ ఆధ్వర్యంలో జరిగిన సెలక్షన్‌లో బంగారి గణపతి అత్యంత ప్రతిభ ప్రదర్శించాడన్నారు. ఈ ప్రతిభ ఆధారంగా ఎంపికయ్యాడని చెప్పారు. గణపతి ఎంపిక కావడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు యలమంచిలికి చెందిన సీనియర్ క్రీడాకారులు అభి నందనలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ చోడవరంలో మానవహారం, ర్యాలీ



చోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

చోడవరం : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ప్రభు త్వం తక్షణం స్పందించి పరిష్కరించాలంటూ చోడవరం ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కొత్తూరు జంక్షన్‌లో మానవాహారం నిర్వహించారు. ఆల్ ఇండియా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరసన దినోత్సవం సందర్భంగా భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి. ప్రభావతి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ భోజన పథకం కార్మికు లకు గత 8 నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వం జీవో నెంబరు 20 ప్రకారం కార్మికులు ఒక్కోక్కరికీ 3 వేలు పెంచుతూ ఉత్త ర్వులు ఇవ్వగా, ప్రస్తుత ప్రభుత్వం దానిని రద్దుచేసి వెయ్యి రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తామంటు న్నారని, ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చి పనిచేస్తున్న కార్మికుల జీవితా లతో ఆడుకోవడం తగదని, ప్రభుత్వం తక్షణం స్పందించి కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE, BHEEMUNIPATNAM
O.S.24/2017
Between:
Pilla Venkata Ramana ...Plaintiff
And:
Komala Satyavathi and another ...Defendants
NOTICE
To:
1.Konala Satyavathi W/o.Subramanyeswara Reddy, aged about 40 years, resident of Door No.10-122/1/3, Siddartha Nagar, Chinnamushidiwada, Pendurthi, Visakhapatnam.
2.Undralla Aruna W/o.Murali Krishnam Raju, aged about 33 years, resident of Door No.58-20-13, A.P.S.E.b. Colony, Butchirajupalem, Gopalapatnam, Visakhapatnam.
Please take notice that the above suit was filed by the plaintiff against you and the matter was posted to **23-09-2019** for your appearance either personally or through an Advocate duly authorized at **10-30 A.M., on 23-09-2019** before the above court. Failing which the matter will be decided as per the material available on record.
CH.RAMBABU,
Advocate for Plaintiff
Vizianagaram.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
I.A.1835/2018 in O.S.78/2010
Between:
Smt. Polisetti Usha Kiran & others ...Petitioners/Plaintiffs
And
Sri. Ippili Panduranga Rao & 16 others ...Respondents/Defendants
NOTICE
To,
**Respondent No.14/Proposed Defendant No.14 :**
**Sri. Bhaskara Venkata Uma Shankar,**
S/o. B.V. Rajasekhar, C/o. P. Nageswara Rao.
D.No. 8-29-3/1, Flat No.1-B, R.K. Enclave,
Tamil Street, Near Andhra University,
L.B. Colony, Visakhapatnam-530017.
To,
**Respondent No.15 / Proposed Defendant No.15 :**
**Smt. Pattamatta Soujanya,** W/o. B.V. Uma Shankar, C/o. P. Nageswara Rao. D.No. 8-29-3/1, Flat No.1-B, R.K. Enclave, Tamil Street, Near Andhra University, L.B. Colony, Visakhapatnam-530017.
Please take notice that the above Petition -I.A. No.1835/2018 in O.S.No. 78/2010 filed against you under Order I Rule 10 CPC, stands posted to **20-09-2019** for your appearance. As ordered by the Hon'ble VII Addl. District Judge Court, Visakhapatnam, you are hereby directed to appear before the Hon'ble VII Addl. District Judge Court, Visakhapatnam, on **20-09-2019 at 10:30 A.M.** either personally or through an Advocate and file your objections, if any, or else, the matter will be decided in your absence.
(Date of Hg : 20-09-2019)
V. SURYANARAYANA,
V. SANTOSH KUMAR
Advocates
Visakhapatnam-01
Cell: 9866570969

# సెప్టెంబర్ 7న సినీ సంగీతోత్సవం

- మరో సంగీత సంబరానికి సిద్ధమవుతున్న విశాఖనగరం
- హాజరుకానున్న సినీ సంగీత దిగ్గజాలు సాలూరి కోటి, సింగర్ నాగూర్ బాబు (మనో)



విశాఖపట్నం : స్వర చక్రవర్తి జయంతి ని పురస్కరించుకుని జాతీయ అవార్డు ప్రధా నోత్సవం మరియు సంగీతోత్సవం సెప్టెంబర్ 7 న సిరిపురం గురజాడ కళాక్షేత్రం లో ఘనంగా నిర్వహించుటకు వీరుమామ వీ టీమ్ ఎంటర్‌టైన్ మెంట్స్ నెట్‌వర్క్ సర్వం సిద్ధం చేస్తుంది.

సుమారు 12 మంది గాయకులూ, నృత్య కారులు, వైవిధ్యభరితమైన కార్యక్రమాలతో మేళవించి రూపొందిస్తున్న ఈ కార్యక్రమం ఆహూతులకు ఒక సరి కొత్త అను భూతిని కల్గించేందుకు ఉర్రుతలూగు తుంది. సెప్టెంబర్ 7 న జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తిలకించే విధంగా ఉచిత ప్రవేశం కల్పించడం విశేషం. మొట్టమొదటిసారి ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమానికి సింగర్ బేబీ కూడా విశాఖ ను తన పాత లో అలరించడానికి సిద్ధం గ ఉన్నారని నిర్వాహకులు తెలిపారు. అలాగే అలనాటి కథానాయికలను తలపించేలా మహి ళల రాంప్ పైన నడుస్తారని, ఒకసారి మల్లి 1980 వ దశకం లోకి వెళ్లినట్టుగా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దుతున్నారు. మరి స్వర సంగీత ఝురికి సిద్ధం కండి.



తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదినోత్సవం సందర్భంగా తేదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిసిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేడుకలలో పాల్గొన్న నారా లోకేష్‌ను, అయ్యన్నను గజమాలతో సత్కరించారు. అనంతరం అయ్యన్నకు నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కరెంట్ షాక్ తగిలి మృతిచెందిన కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

### పది లక్షలు, కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని అధీప్ హామీ



పరవాడ: పరవాడ మండలం నాయుడు పాలెం పంచాయితీ హస్తినాపురం గ్రామంలో సోమవారం కరెంత్ షాక్ తగిలి ఒకరు మృతి చెందారు. మృతిచెందిన కుటుంబాన్ని బుధ వారము స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పరామర్శించారు.అనంతరము అయన మాట్లా డుతూ మృతిరాలు కుటుంబానికి అర్ ఇసియస్ లో కాంట్రాక్ట్ ఉద్యోగం, ఐదు లక్షలు బీమా, అర్‌ఈసియస్ నుండిఐదు లక్షలు మెత్తము పదిలక్షలు రూపాయలుఇప్పిస్తామనీ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలోరాష్ట సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు,మాజీ ఎంపిటీసి సీతారామయ్య, గొర్లి గోపి, వెన్నెల సన్యాసిరావు, వెన్నెల అప్పారావు, బొద్దపు చిన్నారావు, మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పరవాడలో భూలోకమాంబ పండుగ

### అమ్మవారి అలయంవద్ద భారీ అన్న సమారాధన



పరవాడ: శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి పండుగను గురు వారము పరవాడలో అంగరంఘ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు అన్నిపూర్తిచేసామనీ అలయకమిటీ ప్రతినిదిలు తెలిపారు.

అమ్మ వారిపండుగ సందర్భంగా గండి గోవింద్, రాజాన శంకర్(సింగపూర్) వారి ఆర్థిక సహాయంతో అమ్మవారి ఆలయం వద్ద మద్యాహ్నం 11 గంటల నుండి భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది.

కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి తీర్ద ప్రసాదములు స్వీకరించవలసిందిగా భూలోక మాంబ అలయ కమిటీ ప్రతినిదులు కోరుచున్నారు.

## గంటా దిష్టిబొమ్మ దగ్ధం




భీమునిపట్నం: గత కొద్దిరోజులుగా మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావును మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శిస్తున్నారనే నేపథ్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు గంటా శ్రీనివాసరావు దిష్టిబొమ్మను ధగ్ధం చేసారు. భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా తగరపువలస బైపాస్ రోడ్డు నుంచి భూకబ్జా చేసిన గంటా ఖబడ్దార్ ఐనే నినాదంతో గంటా దిష్టిబొమ్మను ఊరేగింపుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వరకూ తీసుకుని వచ్చి అనంతరం దిష్టిబొమ్మను తగలబెట్టారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ మంత్రి గా ఉన్నప్పుడు గంటా ఎన్నో భూకబ్జాలకు పాల్పడ్డారని, అలాంటి వ్యక్తి నీతి, నిజాయితీ గల ప్రస్తుత మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావును ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నిం చారు.

ఇప్పటికైనా విమర్శించడం ఆపాలని లేక పోతే వైకాపా నాయకులు, కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, జీరు వెంకటరెడ్డి, జె.ప్రసాద్,వాసుపల్లి కొండబాబు,అల్లిపిల్లి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో యువత జనాభా గణనీయంగా ఉంది

### శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు



సామర్లకోట : భారతదేశంలో యువత జనాభా గణనీయంగా ఉందని శాసన మండలి సభ్యులు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిటిడిసిలో తూర్పుగోదావరి జిల్లా సెట్రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప,సెట్రాజ్ సిఇఓ విజయ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, వివేకానందుని చిత్ర పటానికి పూలమాలవేసి రాష్ట్ర స్థాయి యువజన సమైక్యతా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ జనాభాలో యువత గణనీయంగా ఉన్నారని, వారికి చైతన్యం కల్పించడానికి యువజన సమైక్యతా శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.మన కదలిక ఒక చైతన్యం ఇస్తుందని, కొత్త ఆలోచనలు ప్రేరేపిస్తాయని, కలయికను తీసుకొస్తుందని తెలిపారు.చదువు శాస్త్రీయ దృక్పథంతో ఉండాలని అన్నారు. చదువు ఎందుకు చదువుకోవాలి,ఎందుకు బ్రతకాలి,మిమ్మల్ని ఎవరు పెంచుతున్నారు,నిర్భయ చట్టం,తదితర అంశాలపై శిబిరంలోని యువతకు సరికొత్త కోణంలో ప్రసంగాన్ని అందించడం జరిగింది. భారత రాజ్యాంగానికి మతం లేదని తెలిపారు.యువత చైతన్యం తెచ్చుకుని ప్రతి అంశాలను గ్రహించుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా జీవించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ప్రాంతాలు,సాంప్రదాయాలు వేరైనా జాతీయ భావం ఒకటేనని తెలిపారు. యువత క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి సమాజం పట్ల మంచి భావన కలిగి ఉండాలని అన్నారు.సెట్రాజ్ ఆధ్వర్యంలో యువజన సమైక్యతా శిబిరాలు రాష్ట్రంలోని 12 జిల్లాల యువతీ యువకులు పాల్గొని,ఐదు రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో సంపూర్ణమైన పరిజ్ఞానాన్ని, ప్రాంతాల మధ్య స్నేహ బాంధవ్యాలను యువత పొందవచ్చునని అన్నారు.ప్రాంతాల మధ్య ఉన్న భౌగోళిక పరిస్థితులు, అక్కడ ఉన్న నాగరికత ఈ శిబిరంలో తెలియజేయడంజరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఉన్నత విద్య చదివిన నైపుణ్యత లేని కారణంగా ఇంటర్వ్యూలో యువత సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి ఒక్కరూ స్కిల్ డెవెలప్మెంట్ అలవాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సిఇఓ విజయ భాస్కర్ మాట్లాడుతూ 5 రోజుల పాటు నిర్వహించబడుతున్న యువజన సమైక్యతా శిబిరానికి రాష్ట్రంలోని 12 జిల్లాల నుండి 277 మంది యువతీ యువకులు పాల్గొంటున్నారని తెలిపారు.

యువతి యువకులలో సమైక్యతా భావాన్ని పెంపొందించడానికి రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఈ శిబిరాలు యువజన,క్రీడా సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నాయని అన్నారు. ఈ క్యాంపులో యువతకు ఉపయోగపడే అంశాలను నిష్ణాతుల ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు.జిల్లా యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రజల జీవనవిధానం,ఆచార వ్యవహారాలు,వాడుక భాష, తదితర విషయాలపై తెలుయజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ శిబిరంలో క్రీడా పోటీలు,జానపద నృత్యాలు,ఓటు హక్కు వినియోగం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకరోజు అన్నవరం వయా తొండంగి మీదుగా, ఉప్పాడ మరియు కాకినాడ బీచ్ సందర్శన ఏర్పాటు కూడా చేశామని చెప్పారు.ఈ శిబిరానికి అనంతపురం జిల్లా నుండి 25, చిత్తూరు 21,తూర్పుగోదావరి 18,గుంటూరు 24,కడప 26,కృష్ణా21, కర్నూలు 20,నెల్లూరు 22,ప్రకాశం26, శ్రీకాకుళం26,వీశాఖ 26,పశ్చిమ గోదావరి నుండి 21 మంది యువతీయువకులు పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్రాజ్ మేనేజర్ కాశీ విశ్వనాధం,సెట్రాజ్ సిబ్బంది, వివిధ జిల్లాల నుండి వచ్చిన యువతీయువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సబ్బవరం : సమాజంలో ప్రతీ ఒక్కరూ పౌష్టి కాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారవుతారని మండలం లోని గుల్లేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి వెంకట్రావు అన్నారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ కెఎల్ఎన్‌కె కుమారి ఆధ్వర్యంలో ఆయన ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా సుమారు 1000 రోజులు పాటు నిర్వహించనున్న పౌష్టికాహార మాసోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడిపోతున్న జనం పోషకాహార విలువలను విస్మరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అధిక సంఖ్యలో చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## చందనం అలంకరణలో స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరం : గణపతి నవరాత్రి మహో త్సవాలలో భాగంగా చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర స్వామి వారు3వ రోజు చందనం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, కొడమంచిలి వెంకటరావు, సంగీస మహేష్ తదితరుల అర్చక బృందంచే కార్యసిద్ధి విఘ్నే శ్వర స్వామికి విశేష పూజలు జరిపి, భక్తు లకు దర్శనం కల్పించారు. స్వామి వారిని దర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాత్రి గణేష్, భవానీ, అయ్యప్ప మాలధారులచే భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో యస్.వి.వి. సత్యనారాయణమూర్తి, ఉత్సవ కమిటీ నాయకులు పప్పల జయదేవ్, ఎస్.వి.మధు, జ్యోతుల గోపి, సకలా సూరి బాబు, శ్రీ బాలగణపతి సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జుత్తాడలో భారీ అన్నదానం



జుత్తాడలో అన్నదానం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

చోడవరం : మండలంలోని జుత్తాడ గ్రామంలోని విఘ్నే శ్వర ఆలయం వద్ద బుధవారం భారీ అన్నదానం నిర్వహిం చారు. గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ మళ్ళ అప్పల సత్యనారాయణ, హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ పీలా వెంకట గణేష్, దొడ్డి సత్య నారాయణ, ఎలక్ట్రీషియన్ మాలినాయుడు, దాడి జగధీష్, ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవరోజు జూనియర్ లైన్‌మెన్ పరీక్షలు

విశాఖపట్నం : గ్రామ సచివాలయ/వార్డు సచివాలయ నియామకాల్లో భాగంగా ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్ మేన్ గ్రేడ్-2) పోస్టుల భర్తీ కోసం ఏపీఈపిడిసిఎల్ పరిధిలోని 5 జిల్లాల్లో పరీక్షలు రెండవరోజు కూడా ప్రశాంత ంగా జరిగాయి. ఈ పరీక్షలు శనివారం వరకు జరుగుతాయి. ఏపీఈపిడిసిఎల్ పరిధిలో 2,859 పోస్టులకుగాను యస్.యస్.సి, ఐ.టి.ఐ. (ఎలక్ట్రీషియన్) తత్సమాన విద్యార్హతలు కల వారికి 8,701 మంది అభ్యర్థులకు కాల్ లెటర్లను జారీచేసాము. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కాల్ లెటర్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జతల అటెస్ట్ చేసిన ధృవీకరణ ప్రతులు, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు తీసుకురాకపోయినా, అభ్యర్థులు దరఖాస్తులో పొందుపరచిన సమాచారంతో వారు తీసుకువచ్చిన ధ్రువ పత్రాలు సరిపోలికపోయినా తదుపరి పరీక్షలకు అనుమతించడం జరగదు. విద్యుత్ స్థంభం ఎక్కడం, మీటర్ రీడింగ్, సైకిల్ తొక్కడం వంటి పరీక్షల్లో మంగళవారం 583 మంది అర్హత సాధించగా బుధవారం 784 మంది అర్హత సాధించారు. ప్రతి జిల్లాలో ఒక చీఫ్ ఇంజినీరు మరియు సూపరింటెండెంట్ ఇంజినీరు పర్యవేక్షణ చేస్తున్నారు. సైకిల్ తొక్క డానికి అనువుగా సైక్లింగ్ ట్రాక్, మీటర్ రీడింగ్ చూడటానికి, సర్టిఫికెట్ల పరిశీలనా కేంద్రాలను ఏర్పాటు చేశాము. విద్యుత్ స్థంబాల కిరు వైపులా ఊక బస్తాలు, పరుపులు, నైలాన్ నెట్లు పట్టుకునేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయడం వలన అభ్యర్థులు స్థంబాలు ఎక్కేటప్పుడు పొర పాటున జారిపడిన వారికి ఎటువంటి ప్రమాదాలు జరగలేదు. పైన పేర్కొన్న పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి యస్.యస్.సి. పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా మరియు సంస్థలో పొరుగు సేవల పద్దతిలో పనిచేస్తున్న వారికి ఇన్-సర్వీసు వెయిటేజ్ మార్కులను కలిపి మెరిట్ ఆధారంగా రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం నియామక ఉత్తర్వులు ఇవ్వబడతాయి. ఈనెల 7వ తేది వరకు నిర్వహించే ఎంపిక ప్రక్రియలో అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను ఈ నెల 15వ తేదిన వెల్లడిస్తాము.అక్టోబర్ 2 నుంచి విధుల్లో చేరవలసి ఉంటుంది.

## మిడ్డేమీల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మిడ్డేమిల్ కార్మికులు

నర్సీపట్నం : మిడ్డేమిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మిడ్డేమిల్ కార్మికులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మిడ్డేమిల్ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న మాట్లాడుతూ మిడ్డేమిల్ కార్మికులకు పారితోషకాలను రూ.1000 నుండి రూ.3వేలకు పెంచుతూ ప్రభుత్వం ఇచ్చిన జిఒ నెంబరు 20ను తక్షణమే అమలు చేయాలన్నారు. జనవరి 2019 నుండి వేతనాలు, పారితోషకాలు బకాయిలు ఉందన్నారు. వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 13 ఏళ్లుగా పని చేస్తున్న మిడ్డేమిల్ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పథకాన్ని ప్రైవేటుకు ఇవ్వరాదన్నారు.

మిడ్డేమిల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి, ఐద్వా జిల్లా ట్రెజరర్ కెవి.సూర్యప్రభ, వై.సత్యకళ, మిడ్డేమిల్ కార్మికులు చింతల్లి, జి.సత్యవతి, బి.రత్నం, ఆర్.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై కార్తీకమాసములో భక్తుల సౌకర్యార్థం మెరుగైన సేవలకు కల్పించుటకు కృషి - ఈవో త్రినాధరావు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఈ సంవత్సరం కార్తీకమాసము నెలలో అధికముగా జరుగు శ్రీ స్వామివారి వ్రతములు,దర్శనములు చేయించుకొనుటకు వచ్చు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో భాగంగా నేడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు సమక్షంలో సహాయ కార్యనిర్వహణాధికారి రమేష్ బాబు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సహాయ కార్యనిర్వహణాది. కార్లు,పర్యవేక్షణాధికార్లు కలసి క్యూలైన్లు,వ్రత మండపములు,పడమట రాజగోపురం వద్ద ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తుల సౌకర్యార్థం అధిక టాయ్ లెట్స్ ఏర్పాటు చేయుటకు దేవస్థానంలో ఆయా ప్రదేశములను పరిశీలించారు.

## ఘనంగా ప్రారంభమైన జాతీయ పౌష్టికాహార మహోత్సవాలు



అన్నవరం: తూ.గో.జిల్లా స్థానిక అన్నవరంలో 08 అంగనవాడీ కేంద్రంలో బుధ వారం పౌష్టికాహారం - ఇంటింట వ్యవహారం కార్యక్రమంలో భాగంగా వెయ్యి రోజులు సంరక్షణ, రక్తహీనత నివారణ, డయేరియా నివారణ, పౌష్టికాహారం, చేతుల శుభ్రత గురించి మొదలైన అంశాలు మీద గర్భిణిలు, బాలింతలకు,తల్లులకు శంఖవరం సిపిడివో ఊర్మిళ ఆద్వర్యంలో గర్భిణిలకు శ్రీమంతాలు,ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించి,వారికి ఎటువంటి ఆహరం తీసుకోవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ విజయలక్ష్మి,అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 13కేజీల గంజాయి పట్టివేత



గొలుగొండ: ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 13 కేజీల గంజాయిని పట్టుకున్నామని గొలుగొండ ఎస్సై నారాయణ రావు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో భీమునిపట్నంకు చెందిన కిల్లాడ అప్పారావు బుధవారం బైక్‌పై 13 కేజీల గంజాయి తరలిస్తున్న సమయంలో జోగుంపేటలో పట్టుకోవడం జరిగింది. పల్సర్ బైక్, రూ.600 నగదు స్వాదీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై చినరాజుతో పాటు సిబ్బంది గురునాధ్, శ్రీకాంతి పాల్గొన్నారు.

# కళకళలాడుతున్న ఖరీఫ్ సాగు



మాకవరపాలెం: ఖరీఫ్‌లో వేసిన వరి నాట్లు కళకళలా డుతున్నాయి. మండలం లో ఈ ఏడాది మొదటి నుంచి భారీ వర్షాలు కురవడంతో రైతులు ముందుగా నాట్లు వేశారు. ఈ పంటలో ప్రస్తుతం కలుపుతీత పనులు రైతులు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వాతావరణం అనుకూ లంగా ఉండటం వలనే నాట్లు వేసినట్లు రైతులు చెబుతున్నారు. దీంతో మాకవరపాలెం, కొండల అగ్రహారం, రాచపల్లి, దాలింపేట తదితర ప్రాంతాల్లో నాట్లు కళకళలాడుతున్నాయి.

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి



కోటవురట్ల: పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయిం చాలని పశువైద్యాధికారి అనిల్ కుమార్ సూచించారు. బుధవారం గొట్టువాడ గ్రామంలో సుమారు 70 పశువులకు టీకాల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పశు వులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతీ ఒక్క పాడి రైతు తప్పనిసరిగా తమ పాడి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని సూచించారు.









# వినాయక నిమజ్జనానికి సహకరించండి

## ఉత్సవ కమిటీ విజ్ఞప్తి



కాకినాడ: కాకినాడ నగరంలో గత 30 సం॥లుగా క్రమం తప్పకుండా జరుగుతున్న వినాయక నిమజ్జనం కార్యక్రమానికి అధికారులు సహకరించాలని నగర గణేశ ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు ఉత్సవ కమిటీ ,భారతీయ జనతా పార్టీ సారధ్యంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కమిటీ అధ్యక్షులు దువ్వూరి సుబ్రహ్మణ్యం ,భాజాపా జిల్లా అధ&క్ష్యక్షుడు యెనిమిరెడ్డి మాల కొండయ్య మాట్లాడుతూ హిందువులుఅత్యంత భక్తి శ్రద్దలతో సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తారాని తెలిపారు.ఉత్సవాల అనంతరం ఈ నెల 11,12 తేదీలలో సామూహిక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమంలో నగరంలోని విగ్రహాలన్నీ స్థానిక జగన్నాధపురం రెండు వంతెనల మద్య ఉప్పుటేరులో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఈ సంవత్సరం ఇక్కడ నిమజ్జనానికి కొంత గందరగోళ పరిస్థితులు తలెత్తాయని వీటిని నివారించాలని అధికారులను కోరారు. శాంతి యుత వాతావరణంలో నిమజ్జనానికి ప్రజాభాష్టం మేరకు అనుమతించాలని కోరారు. ఈప్రాంతంలో కేంద్ర నిధులు రూ.380 కోట్లతో నిర్మించిన పార్కు అభివృద్ధిని తాము వ్యతిరేకించడం లేదని అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా ఇదే ప్రాంతంలో నిమజ్జనం చేసి తీరతామని ప్రకటించారు.నిమజ్జనాన్ని అడ్డు కొని హిందూ మనోభావాలను కించ పరిచే విధంగా అఇకార యంత్రాంగం ప్రయత్నించ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు డా.ఆర్వి రామారావు,ప్రధాన కార్యదర్శి గూటూరి గంగా కళ్యాణ్ కుమార్, కోశాధికారి దర్శి చిన పుల్లయ్య,పైడా వెంకట నారాయణ,భాజాపా నగర అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్ ,హరి నేతి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు చెడ్డ పేరు తెచ్చేలా జగన్ పాలన

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



నర్సీపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు దేశంలోనే చెడ్డ పేరు తెచ్చేలా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. బుధవారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలకు నర్సీపట్నం వచ్చిన ఆయన వేడుకల అనంతరం నర్సీపట్నంలోని రాయల్ రిసార్ట్స్‌లో కొద్ది సేపు విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల్లోనే జగన్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారన్నారు.

పాదయాత్రలో ఇచ్చిన 900 హామీలను పక్కన పెట్టి నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలపై దాడులు పెరిగాయన్నారు.

వారికి అండగా మేము ఉంటామన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెబుతున్నారే కానీ ఎక్కడైనా అవినీతిని నిరూపించారా అని ప్రశ్నించారు. చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్, అన్నదాత సుఖీభవ, పెళ్లి కానుక తదితర సంక్షేమ పథకాలన్నింటిని ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కులాలు, వర్గాల మధ్య గొడవలు సృష్టించడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రివర్స్ స్కీమ్‌లో తిరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమరావతిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

హైదరాబాద్ మాదిరిగా అమరావతిని తీర్చిదిద్దాలని చంద్రబాబు ఎంతో కృషి చేస్తుంటే అమరావతిని మార్చాలని చూడటం హేయమైన చర్య అన్నారు. ప్రస్తుతం అమరావతి ఎడారిలా మారిందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు అయ్యన్నపాత్రుడు, కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, రామానాయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన జిల్లాలోని పలాస, ఎచ్చెర్ల మరియు సింగుపురం ప్రాంతాలను ముఖ్యమంత్రి సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. 6వ తేదీ ఉదయం 10.00గం.లకు పలాసకు చేరుకుంటారని, అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం కాశీబుగ్గ రైల్వే గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొంటారని అన్నారు. రాష్టంలో తొలిసారిగా ప్రయోగాత్మకంగా తలపెట్టిన నాణ్యమైన బియ్యం పంపిణీ కార్యక్రమానికి అక్కడే శ్రీకారం చుడతారని కలెక్టర్ చెప్పారు.

మధ్యాహ్నం 02.00గం.లకు ఎచ్చెర్ల చేరుకొని అక్కడ ట్రిపుల్ ఐటిలో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారని, అలాగే నూతనంగా నిర్మించిన అకడమిక్ బ్లాక్ మరియు హాస్టల్ బ్లాక్ లను ప్రారంభిస్తారన్నారు. అనంతరం విద్యార్ధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

మధ్యాహ్నం 03.30గం.లకు సింగుపురం వద్ద నూతనంగా నిర్మించిన అక్షయపాత్ర ఫౌండేషన్ సెంట్రలైజ్డ్ కిచెన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ్, జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, ఉప రవాణా కమీషనర్ డా. వి.సుందర్, బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, మత్స్యశాఖ ఉపసంచాలకులు డా. వి.వి.కృష్ణమూర్తి, రిమ్స్ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డా. కె.కృష్ణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం.చెంచయ్య, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.జె.డి. ప్రసన్నకుమార్, ఏ.పి.ఇ.పి.డి.సి.యల్ పర్యవేక్షక ఇంజినీర్ యన్.రమేష్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజినీర్ బి.రవి, ఆం.ప్ర.రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎ.కృష్ణారావు, ఆర్.టి.సి డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ యన్.శ్రీనివాసరావు, పి.ఆర్.ఓ బి.యల్.పి.రావు, సమాచార శాఖ సహాయ సంచాలకులు బి.పూర్ణచంద్రరావు, డి.పి.ఆర్.ఓ యల్.రమేశ్, ఉపకార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ సిహెచ్.వి.రాంప్రసాద్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



*నగరంలో కంచరపాలెంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవాల సందర్భంగా 37వ వార్డు పరిధి యెల్లబెల్లి వారి వీధిలో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం మేళతాళాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు చేశారు. ఈ మేరకు నిర్వాహకుడు యల్లమిల్లి మహేష్ మాట్లాడుతూ తన సొంత నిధులతో అనేక సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. స్వామివారి అనుపు మహోత్సవం సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించామని అనేక మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించడం ఆనందదాయకమన్నారు.*

### భాస్కరనాయుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

గొలుగొండ: మండల వైసిపి సీనియర్ నాయకులు చిటికెల భాస్కరనాయుడు సోదరుడు చిటికెల చినబాబు మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందటంతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చినబాబు మృతదేహానికి నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు మండలంలో పలువురు చినబాబుకు నివాళ్లు అర్పించారు.

## మిడ్డేమిల్ వర్కర్ల వేతనాలు చెల్లించాలి

కోటవురట్ల: మిడ్డేమిల్ కార్మికుల వేతనాలు చెల్లించాలని బుధవారం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. కార్మికులకు రూ.1000 నుండి రూ.3వేల వరకు పారితోషికం పెంచాలని డిమాండ్ చేశారు. నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అదే విధంగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ సువర్ణరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటస్వామి, మిడ్డేమిల్ కార్మికులు పాల్గొన్నారు.

## మారుతి సుజికి రెండ్రోజులు మూత

న్యూఢిల్లీ: ఆర్థిక మందగమనం ప్రభావం క్రమంగా విస్తరిస్తున్న ఛాయలు కనిపిస్తున్నాయి. ఉత్పత్తికి తగ్గ డిమాండ్ లేకపోవడంతో హర్యానాలోని మారుతి సుజికి ఇండియా లిమిటెడ్ రెండు రోజుల పాటు తమ వాహనాల ఉత్పత్తిని నిలిపివేయాలని నిర్ణయించింది. గురుగావ్, మనెసార్ ప్లాంట్‌ను ఈనెల 7, 9 తేదీల్లో మూసివేయనుంది. 'నో ప్రొడక్షన్ డే'గా ఆ రెండు రోజులను ప్రకటించాలని నిర్ణయించింది. ఉత్పత్తి నిలిపివేయడం వల్ల తాత్కాలిక ఉద్యోగులపై మాత్రమే ఈ ప్రభావం ఉంటుందని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి.

# ఘనంగా అయ్యన్న జన్మదిన వేడుకలు



పాదయాత్ర చేస్తున్న లోకేష్, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, తదితరులు

## ముఖ్య అతిథిగా హాజరైన నారా లోకేష్

నర్సీపట్నం : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరయ్యారు. పెదబొడ్డేపల్లి నుంచి బైక్ ర్యాలీ చేయాల్సి ఉన్నా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో పాదయాత్రగా జరిగిన ర్యాలీలో ఆయన సుమారు రెండు కిలో మీటర్ల పొడవున పాదయాత్ర చేశారు. అనంతరం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేస్తున్న వారికి లోకేష్ చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు. అనంతరం నర్సీపట్నం సిబిఎన్ కాంపౌండ్ సమీపంలో జరిగిన బహిరంగ సభలో లోకేష్, అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. కొత్త ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇవ్వాలనుకున్నామని, కానీ మూడు నెలల్లోనే తుగ్లక్‌ను మరిపిస్తున్నారని చెప్పారు. అన్నా క్యాంటీన్ మూసివేశారని, చంద్రన్న బీమా ఆపేశారని, నిరుద్యోగ భృతి రద్దు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. . తెలుగు దేశం కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ టీడీపీ నేతలకు ఉన్న సంస్కారం వైసిపి నేతలకు లేదన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ ఈ రోజు నర్సీపట్నంలో లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన ర్యాలీకి అనుమతి ఇవ్వలేదని అన్నారు. అయినా పోలీసు వ్యవస్థపై గౌరవంతో తాము పాదయాత్ర చేశామని అన్నారు. రాజకీయాల్లో మహామహులే ఓడిపోయారని, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ వంటి మహానాయకులకే ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, గవిరెడ్డి రామానాయుడు, ఎమ్మెల్సీలు బుద్ద నాగజగదీశ్వరరావు, నియోజకవర్గ నాయకులు బోళెం వెంకటరమణమూర్తి, రుత్తల యర్రాపాత్రుడు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికే తలమానికం డీసీఐఎల్

## డీసీఐఎల్ యండీ రాజేష్ త్రిపాఠి




విశాఖపట్నం: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ భారతదేశం యొక్క నిర్వహణ మరియు క్యాపిటల్ పూడిక తీసే మార్కెట్లో సింహభాగాన్ని తీర్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందని రాజేష్ త్రిపాఠి, మేనేజింగ్ డైరెక్టర్, డిసిఐఎల్ తెలిపారు. ముంబైలో జరుగుతున్న డ్రెడ్జింగ్ ఇన్ ఇండియాపై పదవ వార్షిక సదస్సు ప్రతినిధులను ఉద్దేశించి బుధవారం మాట్లాడారు. విశాఖపట్నం నుండి నిర్వహణ మరియు సముద్రములో పూడిక తీయడం, బీచ్ పోషణ, భూమి పునరుద్ధరణ మరియు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీలో పూడిక తీసే మేజర్ యొక్క అనుభవం మరియు సాంకేతిక పరిజ్ఞానం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని 60 నుంచి 70 శాతం డ్రెడ్జింగ్ అవసరాలు తీర్చగల సామర్థ్యాన్ని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కలిగి ఉందని చెప్పారు. డిసిఐఎల్‌ను నాలుగు ఓడరేవుల కన్సార్టియం స్వాధీనం చేసుకున్న తరువాత, ఇప్పుడు భౌగోళిక విస్తరణతో పాటు లోతులేని చోట్ల పూడిక తీత, సముద్ర నిర్మాణం, ఇసుక మైనింగ్, డ్రెడ్జింగ్ అగ్రిగేట్స్, మెరైన్ కన్సల్టెన్సీగా వైవిధ్యభరితం సేవలు అందిస్తుందని ఆయన అన్నారు. ఇండో-బంగ్లాదేశ్ ప్రోటోకాల్ కింద లోతట్టు జలమార్గాల అభివృద్ధి, సాగర్మాలా ప్రాజెక్ట్, తీర అభివృద్ధి, రాబోయే హరిత క్షేత్ర ఓడరేవులు మరియు భారత నదులలో కొత్త విభాగాన్ని పరిగణనలోకి తీసుకోవటానికి కేంద్రం ఇటీవల ప్రేరేపించినందున, డిసిఐఎల్ అధిక వృద్ధి పథం కోసం సిద్ధంగా ఉందని అన్నారు. పర్యావరణ పూర్వక పూడిక తీత పద్ధతుల్లో స్పెషలిస్ట్ పరిజ్ఞానం డిసిఐఎల్ ప్రత్యేకమైనదని మరియు స్థిరమైన ప్రాతిపదికన దేశం యొక్క అభివృద్ధి చెందుతున్న పూడిక తీసే అవసరాలను గణనీయంగా తీర్చగలదని త్రిపాఠి ప్రతినిధులకు తెలియజేశారు. డ్రెడ్జింగ్ ఇన్ ఇండియాపై వార్షిక సమావేశం ముంబైలో సెప్టెంబర్ 4 నుండి 5 వరకు జరుగుతోంది, అభివృద్ధి చెందుతున్న పోకడలు మరియు అవకాశాలపై చర్చించి దేశంలో పూడిక తీత రంగంలో కీలక సవాళ్లను అదిగమించడానికి నిర్ణయాలు తీసుకోనున్నారు.

# రేషన్ కార్డు ప్రాతిపదికన వార్డుల వారీగా వెరిఫికేషన్‌చేయాలి

## జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్



విశాఖపట్నం: రేషన్ కార్డు ప్రాతిపదికన వార్డుల వారీగా వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్‌పై జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి సృజన, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఆర్డీఓలు, హౌసింగ్ అధికారులతో బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తిగా నిష్పక్షపాతం ఉండాలన్నారు. డేటా ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇంటింటి సర్వే ఎంత వరకు వచ్చిందని కలెక్టర్ అడుగుగా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్ మాట్లాడుతూ ఇంటింట సర్వే పూర్తి అయిందన్నారు. ప్రస్తుతం రెవెన్యూ శాఖ చేస్తున్నట్లు చెప్పారు. జివిఎంసి పరిధిలో మొత్తం 290 వార్డు వాలంటీర్లు ఉండగా 240 మంది మాత్రమే ఉన్నారని, ఖాళీగా ఉన్న వార్డులను పక్క వాలంటీర్లకు అప్పగించినట్లు కమీషనర్ డాక్టర్ జి. సృజన చెప్పారు. సర్వే చేసినప్పుడు గృహం ఉన్నదీ లేనిది లబ్ధిదారులకు సంబంధించిన సమాచారం హౌసింగ్ అధికారులను అడితే తెలుస్తోందని, రేషన్ కార్డు, గృహ స్థలం ఉన్నదీ లేనిది ఆ సమాచారం జాయింట్ కలెక్టర్ ను అడిగితే తెలుస్తోందని కలెక్టర్ వివరించారు. జివిఎంసి పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నాయని యుసిడి అడుగగా 72 వార్డులు ఉన్నాయని యుసిడి పిడి శ్రీనివాసరావు చెప్పారు. సర్వే 6వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, అనకాపల్లి ఆర్డీవో జె. సీతారామారావు, సింహాచలం ఇ.ఓ మరియు ఇన్ చార్జ్ విశాఖ పట్నం రెవెన్యూ డిజనల్ అధికారి ఎం వెంకటేశ్వర రావు, నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు, హౌసింగ్ పీడీ జయరామాచారి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఒంటరిగానే బలమైన శక్తిగా ఎదుగుతాం



విజయవాడ : మేము ఆంధ్రప్రదేశ్‌లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి సిద్ధంగా లేమని, ఒంటరిగానే బలమైన శక్తిగా ఎదుగుతామని బీజేపీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని, పోలవరం విషయంలో విచ్చల విడిగా అవినీతి జరిగిందని మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రే పోలవరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందని అన్నారని విమర్శించారు. టీడీపీ అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపిస్తే దానికి సహకరించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇక వైఎస్ జగన్ 100 రోజుల పాలనలో చిత్తశుద్ధి కనిపిస్తుందని, నవరత్నాలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సీఎం భావిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలనకు సీఎం జగన్ పెద్దపీట వేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 19 చారిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు త్వరగతిన పూర్తి చేసేలా త్వరలోనే ఒక బృందాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్తామని మాధవ్ తెలిపారు.

# ప్రధాని ముందు నిర్భయంగా మాట్లాడాలి

## బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి



న్యూఢిల్లీ : బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని ముందు నిర్భయంగా, నిర్మొహమాటంగా మాట్లాడే నాయకత్వం కావాలని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్ రెడ్డి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై నిర్భయంగా ప్రధానితో వాదించే నాయకుడు కావాలి. అలాంటి నాయకత్వం ప్రస్తుతం లేదని, అలాంటి వారిని మళ్లీ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. వివిధ అంశాలను, అభిప్రాయాలను స్పష్టంగా ప్రధానితో వ్యక్తీకరించే నాయకత్వం కావాలి. ఎలాంటి సంశయం లేకుండా, సంతోషపెట్టడం, లేదా బాధపెట్టడంతో సంబంధం లేకుండా నిర్మొహమాటంగా మాట్లాడే నాయకత్వం కావాలని నేను నమ్ముతున్నాను అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో పార్టీలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. కొన్నేళ్లుగా ప్రస్తుత నాయకత్వంపై జోషి అసంతృప్తిగా ఉన్న విషయం తెలిసిందే.

# ఎమ్మెల్యే శ్రీదేవిని దూషించిన వారిపై కఠిన చర్యలు..

అమరావతి : వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత ఎమ్మెల్యే శ్రీదేవిపై టీడీపీ నేతలు ప్రవర్తించిన తీరును మహిళా శిశు శాఖమంత్రి తానేటి వనిత ఖండించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దళితులపై వివక్ష చూపించారని, ఇప్పుడు అధికారంలో లేకున్నా కూడా టీడీపీ నేతలు అహంకారంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబే స్వయంగా దళితులుగా ఎవరు పుడతారని అవమానించారని గుర్తు చేశారు. ఆయనలాగే తమ నేతలు కూడా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శ్రీదేవిని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు.






# అరాచకాలకు అడ్డా... మధురవాడ...





- అసాంఘికాలకు అడ్డా వాంబే కాలనీ
- మాదకద్రవ్యాల మత్తులో యువకుని హత్య
- వాంబే కాలనీలో హత్యతో ఉలిక్కిపడిన నగరం
- అందరూ చూస్తుండగానే వెంటాడి.. వేటాడి.. హత్య
- అర్ధరాత్రి అయిందంటే ఇక్కడ రౌడీ గ్యాంగ్‌ల హల్ చల్
- కాలనీలోనే దొంగలు, నేరగాళ్లు నివాసాలు
- పోలీసు గస్తీ ఉన్నా లేనట్లే..

మధురవాడ : విశాఖ నగర శివారు ప్రాంతమైన మధురవాడ ప్రాంతం ప్రశాంతతకు మారుపేరుగా నిలిచేది. చక్కటి కొండలు, ప్రకృతి అందాలు చూస్తూ మైమరిచిపోతారు. అలాంటి ఈ ప్రాంతం ఇప్పుడు కొట్లాటలు, హత్యలకు, కబ్జాలకు నిలయంగా మారిపోయింది. రోజురోజుకీ ఈ ప్రాంతంలో అరాచకాలు తారాస్థాయికి చేరుతున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా మధురవాడ 5వ వార్డు పరిధి వాంబే కాలనీలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన దారుణ హత్య ఇందుకు నిదర్శనం. అందరూ చూస్తుండగానే వెంటాడి నిందితులు ఒక యువకుడిని దారుణంగా, అతికిరాతకంగా హత్య చేశారు. ఈ ఘటన స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. వివరాల్లోకి వెళితే ..

ఇల్లాపు రాంబాబు ( 24 ) అలియాస్ పొట్టి రాము తల్లిదండ్రులతో కలిసి వాంబే కాలనీ జి బ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు చెడు స్నేహితులతో కలిసి గత కొంతకాలంగా గంజాయి, మద్యానికి బానిసయ్యాడు. కాలనీలో యువకుల మధ్య వర్గ పోరు పాత కక్షలు తలెత్తడంతో మంగళవారం రాత్రి అందరూ చూస్తుండగానే నిందితులు రాంబాబుని అతి కిరాతకంగా హత్య చేశారు.

సమాచారం అందుకున్న పీఎంపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఘటన జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. స్థానికులు ఇచ్చిన వివరాలతో సిఐ రవి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా వాంబేకాలనీ..

పీఎంపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న వాంబే కాలనీ ఇప్పుడు అరాచకాలకు, మాదకద్రవ్యాల సేవనకు, ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయింది. నేరగాళ్లు, కేడీలు, రౌడీలు, గంజాయి వ్యాపారులకు వాంబే కాలనీ ప్రాంతం స్థావరాలుగా మారింది. ఆడిగే నాధుడు లేకపోవడంతో ఇక్కడ అరాచకాలు రోజురోజుకీ పెట్రేగిపోతున్నాయి. ఈ ఘటనలపై స్థానికులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కళ్ళు కప్పి నేరాలకు పాల్పడుతున్నారని అదుపు చేయడంలో పోలీసులు విఫ్లమయ్యారాని అంటున్నారు. రాత్రి సమయంలో రౌడీ గ్యాంగ్లు రోడ్ల పై తిష్ట వేసి దారిన వెళ్లేవారిపై భౌతిక దాడులకు తెగబడుతున్నారని చెబుతున్నారు.

### రాత్రి సమయంలో గస్తీ ఉన్న లేనట్లే..

నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో అతి పెద్ద పోలీసు స్టేషన్ పీఎంపాలెం, లక్షల్లో జనాభా గల ప్రాంతంలో ఖరీదైన పోలీసు స్టేషన్ ఇది. అయితే సరైన సిబ్బంది లేకపోవడంతో రాత్రి సమయంలో గస్తీ తూతుమంత్రంగానే నడిపిస్తున్నారు ఇక్కడ అధికారులు.సేవనగర్,మారికవలస,వాంబేకాలనీ ప్రాంతంలో సరైన పోలీసు గస్తీ లేకపోవడంతో నేరగాళ్లు, దొంగలు ఈ ప్రాంతాలను ఎంచుకొని దర్జాగా వారి ఆసాంఘిక కార్యకలాపాలు ఇక్కడ నుండే నడిపిస్తున్నారు. ఇప్పటికైనా నగర పోలీసు కమిషనర్ దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకొని పోలీసు గస్తీ పెంచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు


VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com